teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 248 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 10 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణలో ముగ్గురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

**బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వెయిటింగ్ లో ఉన్న యోగితా రాణాను విద్యాశాఖ కార్యదర్శిగా నియమించారు. అక్కడ అదనపు బాధ్యతల్లో ఉన్న ఎన్. శ్రీధర్ ను ఎన్. శ్రీధర్ ను మైన్స్ అండ్ జియాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. ఆ స్థానంలో పని చేస్తున్న సురేంద్ర మోహన్ ను రవాణా శాఖ కమిషనర్ గా బదిలీ చేశారు. బుధవారం రాత్రి విడుదలైన ఈ ఉత్తర్వులను గురువారం ఉదయం బయట పెట్టారు.





02

## నేడు జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం

అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు సమాచారం



02

## కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో కూడా ఎదురుదెబ్బ

పిటిషన్‌ను డిస్మిస్ చేసిన ధర్మాసనం



# టీకాంగ్రెస్ లో నామినేటెడ్ పోస్టుల భర్తీపై విభేదాలు

## మంత్రులు, ఎంఎల్ఏల మధ్య సమన్వయ విచ్ఛిన్నం

కార్యకర్తలు, నాయకుల మధ్య పెరుగుతున్న అంతరాలు

పార్టీ వర్గాలలో అసంతృప్తి..

అధిష్టానంతో చర్చించే అవకాశం

తెలంగాణ బ్యూరో, జనవరి 09 (తీన్మార్ న్యూస్): మంత్రులు, ఎంఎల్ఏల మధ్య సమన్వయం లేకపోవడం, పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య పెరుగుతున్న అంతరం, విధేయులు, తిరుగుబాటు ఎంఎల్ఏల మధ్య నామినేటెడ్ పోస్టుల భర్తీపై విభేదాలు తెలంగాణలో కాంగ్రెస్ ను

మిగతా 2 లో






## భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ గ్రీన్ సిగ్నల్

### చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం

**తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టానికి ఆమోద ముద్ర పడింది. భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే.**

హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. గురువారం భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల

మిగతా 2 లో



## ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ ఫిర్యాదుల కోసం మాడ్యూల్

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ లబ్ధిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్ ను తీసుకురావడం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ

మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర సహా మంత్రి బండి సంజయ్ లేఖ



**ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించాలి**

విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు సరికాదు

ఆరోగ్య శ్రీ, ఫీ రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్

.. వివరాలు 2లో



## తిరుపతిలో తొక్కీసలాటపై రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు

సీఎం చంద్రబాబు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో, జనవరి 09 (తీన్మార్ న్యూస్): తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత

మిగతా 2 లో



## సంక్రాంతికి స్పెషల్ బస్సులు

ఈ మేరకు సన్నద్ధమైన టీజీఎస్ ఆర్టీసీ

6432 ప్రత్యేక బస్సులను నడుపుటకు ఆర్టీసీ నిర్ణయం

ఈ నెల 10, 11, 12 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం

హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): సంక్రాంతికి స్పెషల్ బస్సులు నడిపేందుకు టీజీఎస్‌ఆర్టీసీ సన్నద్ధమైంది. 'సంక్రాంతి' పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చేందుకు టీజీఎస్‌ఆర్టీసీ తగిన ఏర్పాట్లు చేసింది. ఈ సంక్రాంతి పండుగకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 10, 11, 12 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అందుకే

మిగతా 2 లో

## పర్యాటకులను ఆకర్షించేందుకు సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం



సినీ, క్రీడా రంగాల ప్రముఖులతో ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం

ఈ నేపథ్యంలో నటుడు నాగార్జున వీడియో విడుదల

02



## యూబీఎల్ మీద ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం

నష్టాలతో వ్యాపారం చేయలేకే బీర్ల సరఫరా నిలిపివేశాం

సర్కార్ కు సరఫరా సంస్థ వివరణ

తెలంగాణ బ్యూరో, జనవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కేఎఫ్ వంటి ప్రముఖ ఏడు రకాల బీర్ల సరఫరా నిలిపివేస్తామని బుధవారం యూబీఎల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. యూబీఎల్ తీసుకున్న ఈ నిర్ణయంపై

మిగతా 2 లో

## ఓయూ పరిధిలో ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల ఎంఈ, ఎంటెక్ కోర్సుల రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మొదటి, మూడో

మిగతా 2 లో



## టికెట్ ఏదైనా మీ టికెట్ యాప్ ఒక్కటీ దగ్గరుంటే చాలు

ఆర్టీసీ, మెట్రో టికెట్లు, దేవాలయ దర్శనం సేవలు లభ్యం

ఒక్క క్లిక్‌తో టికెట్ యాప్ లో ఎంట్రీ టికెట్ల బుక్

.. వివరాలు 2లో

# టీకాంగ్రెస్‌లో "నామినేటెడ్ పోస్టుల భర్తీపై" విభేదాలు





మొదటి పేజీ తరువాయి

కదిలిస్తున్నాయి, ఇటీవల గాంధీ భవన్లో జరిగిన కాంగ్రెస్ కమిటీ, రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) సమావేశాలు అదే ప్రకంపనలను చూశాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్తో పాటు ఏఐసిసి తెలంగాణ ఇన్చార్జ్ దీపదాస్ మున్షి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలోనే ఈ అంశాలపై చర్చలు, వాదనలు జరిగాయి. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో మంత్రులు, ఎంఎల్ఏలు, పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయం లేకపోవడం పట్ల వేణుగోపాలన్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కొంతమంది మంత్రుల పనితీరు మరియు వారి సంబంధిత శాఖల గురించి కూడా ప్రత్యేకంగా చర్చించారు. తమ తమ శాఖలపై దృష్టి సారించాలని, అభివృద్ధి పనులు సజావుగా జరిగేలా చూడాలని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు.

## నామినేటెడ్ పోస్టుల పై చర్చ

ఇది కాకుండా, నామినేటెడ్ పోస్టులను దాఖలు చేసే అంశంపై కూడా సమావేశాలలో విస్తృతంగా చర్చించారు. తమ సేవలను పక్కన పెడుతున్నారని, ఇటీవల పార్టీలో చేరిన ఫిరాయింపు ఎంఎల్ఏల అనుచరులకు ప్రాధాన్యత ఇస్తున్నామని కాంగ్రెస్ విధేయులు ఫిర్యాదు చేశారు. ఈ దిశగా, విధేయులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే పార్టీకి బలమైన ఉనికి ఉన్న మండలాలు, నియోజకవర్గాల్లో కూడా ఫిరాయింపులను ప్రోత్సహించరాదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పార్టీ నాయకత్వాన్ని ఆదేశించినట్లు తెలిసింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి అకస్మాత్తుగా హైదరాబాద్ వచ్చి పిఎసి సమావేశంలో పాల్గొనడం చాలా మంది నాయకులను ఆశ్చర్యపరిచింది. కొంతమంది పారిశ్రామికవేత్తలతో సహా కొన్ని వ్యక్తిగత సమావేశాలకు హాజరు కావడానికి వేణుగోపాలన్ బుధవారం హైదరాబాద్ వచ్చినట్లు సమాచారం. ఆయన నగరంలో ఉన్నందున, పిఎసి సమావేశంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసినట్లు పార్టీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి దీపదాస్ మున్షి స్థానంలో కొత్త నాయకుడిని నియమించనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై చాలా మంది సీనియర్ నాయకులు మౌనంగా ఉన్నప్పటికీ, త్వరలో తెలంగాణకు కొత్త ఇన్చార్జీని నియమిస్తారని ఊహాగానాలు చెలరేగాయి. పరిపాలనా విషయాల్లో మున్షి జోక్యం కొంతమంది సీనియర్ నాయకులకు నచ్చడం లేదని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇదే విషయాన్ని పార్టీ అధిష్టానంతో చర్చించి, కొన్ని రోజుల్లో తదనుగుణంగా నిర్ణయం తీసుకోవచ్చు.

## ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ "ఫిర్యాదుల కోసం" మాడ్యూల్



మొదటి పేజీ తరువాయి

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే indirammaindlu.telangana.gov.in కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్‌కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయిందని స్పష్టం చేశారు. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించామని అన్నారు. లబ్ధిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆకర్షించేందుకు సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం

హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): పర్యాటక రంగం అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. ఈ నేపథ్యంలో ప్రచారం కోసం ప్రముఖుల చేత వీడియోలు చేయిస్తోంది. పర్యాటక అందాలు, వారసత్వ కట్టడాలను సినీ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖుల చేత ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ టూరిజం గొప్ప తనాన్ని చెబుతూ తాజాగా ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున వీడియో విడుదల చేశారు. రామప్ప, వేయి స్తంభాల గుడి, భోగతా వాటర్ ఫాల్స్, యాదగిరిగుట్ట ఇలా అనేక ప్రదేశాల గురించి చక్కగా వివరించారు. ఇంకా అంకాపూర్ నాటుకోడి, జొన్నరొట్టెలు, సర్వపిండి, హైదరాబాద్ బిర్యానీ, ఇరానీ చాయ్ అంటే తనకు చాలా ఇష్టమని నాగార్జున చెప్పుకొచ్చారు. ప్లీజ్ తెలంగాణను విజిట్ చేయండి అని చివర్లో ప్రపంచ పర్యాటకులకు రిక్వెస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా సీఎం రేవంత్ పిలుపు మేరకు ఇప్పటికే వివిధ సినీ హీరోలు, నటుడు డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. వాటితో కలిగే నష్టాలను వివరిస్తున్నారు. ఇప్పటి వరకు సినిమా రిలీజ్ టైంలోనే నటులు ఇలాంటి ప్రచారంలో పాల్గొనే వాళ్లు. రేవంత్ సూచనతో సినిమా రిలీజ్ లేకపోయినా ప్రభాస్ లాంటి నటులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం కల్పిస్తున్నారు. అదే మాదిరిగా పర్యాటకంపై కూడా నాగార్జున వీడియో చేశారు.

# సంక్రాంతికి స్పెషల్ బస్సులు

మొదటి పేజీ తరువాయి

ఆ రోజుల్లో ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసింది. అలాగే సంక్రాంతి పండుగకు సొంతూళ్లు వెళ్లిన వాళ్లు హైదరాబాద్‌కు ఈ నెల 19, 20 తేదీల్లో తిరిగి వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా కూడా బస్సులను నడపాలని ఆర్టీసీ భావిస్తోంది. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం టికెట్ ధరలను స్వల్పంగా పెంచుకునేలా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 10, 11, 12 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సుల మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ ఛార్జీలే అమల్లో ఉంటాయని టీజీఎస్ఆర్టీసీ వివరణ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ సవరించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను www.tgsrtcbus.in వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చు.

## టికెట్ ఏదైనా "మీ టికెట్" యాప్ ఒక్కటీ దగ్గరుంటే చాలు



హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ఇక నుంచి టికెట్ ఏదైనా మీ టికెట్ యాప్ ఒక్కటీ మీ దగ్గరుంటే చాలు. ఆర్టీసీ, మెట్రో టికెట్లు, తెలంగాణలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలు లభించనున్నాయి. ఇందుకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో క్యూలైన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేదు. ఒకే ఒక్క క్లిక్‌తో మీసేవ రూపొందించిన టికెట్ యాప్ లో ఎంట్రీ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ (ఈఎస్డీ) రూపొందించిన అడ్వాన్స్‌డ్ మీ టికెట్ యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో సంబంధిత నిపుణులను భాగస్వామ్యం చేస్తున్న మంత్రి. అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి తరహా యాప్ లను అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ యాప్ లో తెలంగాణలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్ ప్రదేశాలు, జూ, మెట్రో, ఆర్టీసీ, మ్యూజియాలు, ప్లే అండ్ ఎంటర్ టైన్ మెంట్ జోన్స్ కు సంబంధించిన టికెట్లను తీసుకోవచ్చని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంతేకాకుండా ఈ యాప్ ద్వారా జీహెచ్ఎంసీ పరిధిలోని కమ్యూనిటీ హాళ్లు, జిమ్ లు, స్పోర్ట్ కాంప్లెక్స్ లను బుకింగ్ చేసుకోవచ్చు. మీరు ఎంచుకున్న లొకేషన్ కు సమీప ప్రాంతాల్లోని చూడదగిన ప్రదేశాలుంటే ఆ సమాచారం కూడా యాప్ లో ఆటోమేటిక్ గా కనిపిస్తుందని మంత్రి తెలిపారు. ఈ యాప్ ను చాలా సులువుగా వినియోగించుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చు. ఇతర ప్లాట్ ఫాంల మాదిరిగా ఈ యాప్ లో అదనంగా ఎలాంటి ఛార్జీలను వసూలు చేయం అని మంత్రి వివరించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర సహా మంత్రి బండి సంజయ్ లేఖ




తెలంగాణ బ్యూరో, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఈ మేరకు గురువారం లేఖ రాశారు. విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు సరికాదని అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన నిర్వాకంతో ఆరోగ్య శ్రీకి రూ.వెయ్యికోట్ల బకాయిలు పేరుకుపోయాయని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలుచెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులు, పేదలతో కలిసి ఉద్యమిస్తాని ప్రభుత్వానికి బండి సంజయ్ హెచ్చరిక చేశారు. అంతకుముందు కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తెలంగాణ మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదన్నారు. సాధికారత కల్పించడానికి బదులుగా వారిపై దాడుల చేశారని, ఇళ్లను పడగొట్టారని ఆరోపించారు. ఇది పాలన కాదు. మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలనలో అత్యాచార కేసులు, మహిళల హత్యలు, కిడ్నాప్‌లు పెరిగాయని అన్నారు.

## ఓయూ పరిధిలో ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

మొదటి పేజీ తరువాయి

సెమిస్టర్ మేకప్ పరీక్షలను ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

### డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ గ్రీన్ సిగ్నల్




మొదటి పేజీ తరువాయి

చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ఆర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు.

## నేడు జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం

హైదరాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి నేడు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సచివాలయంలో సీఎం అన్ని జిల్లాల కలెక్టర్లతో మీటింగ్ లో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. కాగా త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లోకి ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టాలని ఇదివరకే సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ క్రమంలో అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాల మీద రేపు సీఎం కలెక్టర్లతో చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించేందుకు కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించిందని తెలుస్తోంది. ఇటు పార్టీ నాయకులకు, అటు అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సహ ముఖ్య నేతలంతా బిజీ బిజీగా సమీక్షల్లో, పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో కూడా ఎదురుదెబ్బ

న్యూ ఢిల్లీ, జనవరి 09 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో కూడా ఎదురుదెబ్బ తగిలింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఆ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ తాజాగా ఆయన సుప్రీం కోర్టు కు వెళ్లారు. అయితే, అక్కడ కూడా కేటీఆర్‌కు చుక్కెదురైంది. తన క్లయింట్ పిటిషన్‌పై వెంటనే విచారణ చేపట్టాలని ఆయన తరఫు లాయర్ ధర్మాసనాన్ని కోరగా తక్షణ విచారణకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. అదేవిధంగా విచారణను ఈ నెల 15కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## తిరుపతిలో తొక్కిసలాటపై రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీ, కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు నాయకులు తమ సంతాపం తెలిపారు. తిరుపతిలోని విష్ణునివాసం వద్ద బుధవారం రాత్రి ఈ దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆరుమంది దుర్మరణం పాలయ్యారు. వారిలో అయిదు మంది మహిళలు ఉన్నారు. 41 మంది గాయపడ్డారు. వాళ్లందరినీ శ్రీవేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్), శ్రీవేంకటేశ్వర రామ్‌నారాయణ్ రూయా ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనపై తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ శాసన సభ్యుడు రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి అంటే హిందువులకు చాలా పవిత్రమైన రోజు అని టీ రాజా సింగ్ అన్నారు. పవిత్రమైన రోజు కావడం వల్ల లక్షలాది మంది హిందువులు తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని అనుకుంటారని చెప్పారు. ప్రతి సంవత్సరం తిరుమలలో చాలా వైభవంగా వైకుంఠ ద్వార దర్శనం జరుగుతుంటుందని, లక్షలాదిమంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారని గుర్తు చేశారు. ఇప్పుడు తిరుపతిలో తొక్కిసలాట చోటు చేసుకుని ఆరుమంది మరణించారని, 48 మంది గాయపడ్డారని, ఇందులో ఎవరి తప్పు ఉందని టీ రాజా సింగ్ ప్రశ్నించారు. తప్పు ఎవరిదనే విషయంపై చాలా లోతుగా దర్యాప్తు జరిపించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేస్తోన్నానని అన్నారు. పోలీసులు గేటు తెరవకపోయివుంటే తొక్కిసలాట జరిగి ఉండేది కాదనే విషయాన్ని అక్కడి పరిస్థితులు తెలియజేస్తోన్నాయని, ఇందులో ఎవరి తప్పు ఉందనేది బయటపడాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని రాజా సింగ్ డిమాండ్ చేశారు. ఆరుమంది మృతుల కుటుంబాలకు టీటీడీ ఛైర్మన్, చంద్రబాబు వేర్వేరుగా 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాజా సింగ్ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని, ఇప్పటి నుంచే ఆ ఏర్పాట్లు చేయాలని రాజా సింగ్ అన్నారు.

## యూబీఎల్ మీద ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం

మొదటి పేజీ తరువాయి

మద్యం ప్రియులు షాక్ కు గురికాగా ప్రభుత్వం మాత్రం యూబీఎల్ మీద ఆగ్రహం వ్యక్తం చేసింది. కనీసం తమను సంప్రదించకుండా నిలిపివేత నిర్ణయం ఎలా తీసుకుంటారని మండిపడింది. కాగా ఈ విషయంపై యూబీఎల్ వివరణ ఇచ్చింది. బీరు తయారీ ముడి సరుకు ధరలు అధికంగా పెరిగాయని అన్నది. బీరు ధరలో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం పన్నులే ఉన్నాయని, అవి ప్రభుత్వానికే చేరతాయని, తయారీ దారులకు చేరేది కేవలం 16 శాతం మాత్రమే అని వెల్లడించింది. అవి కూడా కంపెనీలకు సకాలంలో అందించడం లేదని, నష్టాలతో వ్యాపారం చేయలేకనే బీర్ల సరఫరా నిలిపివేతకు నిర్ణయం తీసుకున్నామని యూబీఎల్ వివరణ ఇచ్చింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# భయం కాదు జాగ్రత్త అవసరం

అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహితంగా పోస్టులు పెట్టేవారి పుణ్యమాని హెచ్ఎంపివి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. నిజానికి అనేక ఆసియా దేశాలకు ఇది శీతాకాలం. ఇన్ఫ్లూయెంజా, మైక్రోప్లాస్మా, నిమోనియా వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు. కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సీన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ. కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టినవారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. కరోనా వైరస్‌కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు. తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్‌లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్‌లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది. చైనాలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది. దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది. వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం. ఏదిఏమైనా, హెచ్ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

# యుజిసి మార్గదర్శకాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**– గుగులోతు సూర్య ప్రకాష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్**

**– యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందాం**

**– ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్ లో నిరసన**




మహబూబాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ సెంటర్లో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో ఉపాధ్యాయులు మరియు అకడమిక్ సిబ్బంది నియామకం మరియు ప్రమోషన్ కోసం కనీస అర్హతలు మరియు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో - కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు మరియు ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుంది మరియు విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుంది. ఇది కోర్ డిసిప్లిన్‌లో స్పెషలైజేషన్‌ను తొలగించడం ద్వారా అధ్యాపకుల నాణ్యతను భారీగా తగ్గించడం మరియు రిక్రూట్‌మెంట్ స్వభావంలో ఆత్మాశ్రయమైన ఎంపిక కమిటీకి 100 శాతం వెయిటేజీని ఇస్తుంది మరియు అకడమిక్ అర్హత, పరిశోధన ప్రచురణలు మరియు బోధనా అనుభవానికి ఎటువంటి క్రెడిట్ ఇవ్వదు. ఇది అత్యాధునిక పరిశోధన నుండి ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని పునరుద్ధాటించడం వైపు దృష్టిని మార్చడాన్ని కూడా చూపుతుంది అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్లు సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయని అట్లాంటి ఈ యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఇప్పటికే దేశంలో నూతన విద్య విధానం తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్యాయం చేయడమే కాకుండా, కొత్తగా యూనివర్సిటీలలో మరో కుట్రకు తెరలేపిన కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని, అదేవిధంగా విద్యా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వంపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్,కాలేజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్, కార్తీక్, సభ్యులు గోపి చంద్, వరుణ్ సందేశ్, వంశి, ధనుష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ములుగు, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ములుగు మండలం రావోజీ తండా గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చందులాల్ తల్లి ఇటీవలే మరణించగా నేడు వారి 10వ రోజు దశదిన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమనికి హాజరై కార్యదర్శి చందు లాల్ తల్లి చిత్ర పటానికి పుల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్వాయి మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగ లక్ష్మీ - అనిల్ కుమార్ యాదవ్, జానపట్ల నరేష్, మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఐడిఓసి కార్యాలయంలో టిజిఓ క్యాలెండర్ ఆవిష్కరణ



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): కలెక్టర్ మాట్లాడుతూ టిజిఓ క్యాలెండర్ రూపకల్పన చేయడం పట్ల అభినందించారు. ఉద్యోగులు మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంచే దిశగా సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, విజయ భాస్కర్, సంధాని, డా మధుసూదన్, సిద్ధార్థ, వాలియా నాయక్, రాములు, శ్రీనాధ్, చిన్నయ్య గోపాల కృష్ణ మూర్తి, ఖాజా మోహినుద్దీన్, శ్రీనివాస్, నాగరాజు తదితర అసోసియేషన్ భాధ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవాలహో కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్లో గురువారం రోడ్డు భద్రత మహోత్సవాల కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధానాలనుహొరూపొందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలలో 75 శాతం నుండి 80 శాతం డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటినిహొ నియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనా బీఓఎస్ చైర్మన్ గా డా. ఆకుతోట శ్రీనివాసులు



హనుమకొండ కేయు, జనవరి 09 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనా మరియు మానవ వనరుల విభాగం నూతన బోర్డు అఫ్ స్టడీస్, ఇంచార్జి చైర్మన్ గా విభాగం అధ్యాపకులు డా. ఆకుతోట శ్రీనివాసులు విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు నుండి పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, అధ్యాపకులు డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ మోహన్,డాక్టర్ బండి శ్రీను పోస్ట్ డాక్టరేట్స్ మరియు పరిశోదక విద్యార్థులు విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా బీజేపీ అధ్యక్ష పదవి పోల్ దాస్ రాముకు ఇవ్వాలి

**– బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి**



నాగర్ కర్నూల్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పట్టణం గగ్గలపల్లి గ్రామంలో గురువారం రోజున పోల్దాసు రాము నివాసంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు రాజ్యసభ ఎంపీ సీటు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పోల్దాసు రాముకు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు ఇవ్వాలని అన్నారు. పోల్దాసు రాము 30 సంవత్సరాల నుండి బీజేపీ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. అలాగే జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో అన్ని సామాజిక వర్గాలను మరియు రాజకీయ పార్టీలలోని నాయకులను సమన్వయ పరుస్తూ ఏకతాటిపైకి తీసుకువచ్చి బీజేపీ పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లారు. అదేవిధంగా మరి జిల్లా వ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా కార్యకర్తల్లో మనో ధైర్యాన్ని కల్పిస్తూ వారి ఆపతి సంపత్తులకు అన్నా అంటే పిలిస్తే పలికి వారి సమస్యలు తీర్చే విధంగా పనిచేసినటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పోల్దాసు రాముకు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లలో మరింత ఉత్సాహంగా పనిచేసి తీరుతాడని అన్నారు. పేద వర్గాల నుండి రాష్ట్ర, దేశ రాజకీయ నాయకులతో పలుకుబడి తత్సంబంధాలు ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. పోల్దాసు రాము శ్రమకు బీజేపీ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చేంతవరకు బీసీ పొలిటికల్ జేఏసీ వారికి మద్దతుగా పోరాడుతూనే ఉంటుందని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి బీజేపీ రాష్ట్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పోల్ దాస్ రాము, మంగలి మల్లేష్, చిన్నయ్య, మహేష్, శివ, రమేష్ కుమార్, శ్రీశైలం, రాజు, పోల్దాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షులుగా ఎం అశోక్ భూపాల్ యాదవ్



ఆత్మకూర్ జనవరి 09 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం బిజెపి మండల నూతన అధ్యక్షునిగా ఎం అశోక్ భూపాల్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం రోజు నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మరియు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన బిజెపి మండల అధ్యక్షులు ఎం అశోక్ భూపాల్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా, మండల పార్టీ నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎలక్షన్లో బిజెపి గెలిపి లక్ష్యంగా కట్టుబడి పని చేస్తానని బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షునిగా ఎం అశోక్ భూపాల్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా నియమాలను పాటించాలి



మహబూబాబాద్ జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం మహబూబాబాద్ పట్టణంలోని జె ఎన్ టీ యూ కాలేజ్ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయకుండ ఉండడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు ప్రవేశాలు, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కోసం దరఖాస్తులను https://tgcet.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు. అలాగే దరఖాస్తులకు చివరి తేదీ వచ్చే నెల ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి:

1. కులం సర్టిఫికేట్ నంబర్
2. ఆదాయ సర్టిఫికెట్ నంబర్
3. ఆధార్ కార్డు నంబర్



4. జనన సర్టిఫికేట్
5. ఫోటోలు

అదే విధంగా సర్టిఫికెట్స్ సత్వర జారీ కోసం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సహాయ కేంద్రం 9052308621 నంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

# హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలి

జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు చాలా జాగ్రత్తగా వాహనాలను ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ నడపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రాయితీ వస్తుందని, జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు.



శిక్షణ పొందిన వారు వెహికల్ లోన్ తీసుకునేందుకు కన్సిడర్ చేస్తామన్నారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో వచ్చే వారంలో జాబ్ మేళాను కృషి చేస్తామన్నారు. రోడ్డు సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జిఎం ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డైరెక్టర్ ట్రైనింగ్ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.

# జెండర్ సెన్సిటైజేషన్ బోధనకు అవకాశం కల్పించాలి

హనుమకొండ కేయు, జనవరి 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలలో అలాగే బీటెక్, బీ ఫార్మసీలో జెండర్ సెన్సిటైజేషన్ ఒక పేపర్ గా పెట్టిన నేపథ్యంలో అన్ని యూనివర్సిటీ లోని డిగ్రీ కళాశాలలో జెండర్ స్టడీస్ అర్హత ఉన్నవారితోనే బోధన కొనసాగించాలని అలాగే దీనికి సంబంధించిన బడ్జెట్ ని కూడా విడుదల చేయాలని కాకతీయ యూనివర్సిటీ జెండర్ స్టడీస్ విద్యార్థుల సంఘం కోరింది. ఈ సంఘం నేతలు గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్గా ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘం నేత సోరుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై దాడులు, వివక్ష, హింసాత్మక సంఘటనలు రోజు రోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో యువతకు స్త్రీ పురుష సమానత్వం, లింగ వివక్షపై డిగ్రీ స్థాయిలోనే అవగాహన కల్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యూజీసీ) భావించింది. జెండర్ సెన్సిటైజేషన్ పేరుతో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టాలని యూనివర్సిటీలకు పిలుపునివ్వగా ఈ కోర్సును డిగ్రీలో కేవలం ఒక పేపర్ గా మాత్రమే యూనివర్సిటీలు ప్రవేశపెట్టరాని ఈ శాస్త్రం వల్ల సమాజంలో ఉన్న ప్రజలకు మహిళలపై జరుగుతున్న అరాచకాలను వాటికి సంబంధించిన రక్షణ, హక్కులు తెలియజేసి నేటి సమాజంలో మహిళల స్థానాన్ని తెలియజేయటం ఈ కోర్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థి దశలోనే ప్రతీ ఒక్కరు మహిళ అధ్యయనం చేయాలని యూజీసీ వివిధ యూనివర్సిటీలలో డిగ్రీ, పీజీ స్థాయిలో జెండర్ స్టడీస్ ప్రవేశపెట్టింది. కానీ మన రాష్ట్రంలో మహిళా అధ్యయన శాస్త్రం ప్రాముఖ్యత సరిగా లేదు.రాష్ట్రంలో డిగ్రీ సంబంధించిన అన్ని కోర్సులలో ఈ జండర్ సెన్సిటైజేషన్ ఒక సెమిస్టర్లో ప్రవేశపెట్టారు. కానీ వాటిని అర్హత లేని వారితో బోధిస్తున్నారు. దీనివల్ల పూర్తిస్థాయిలో మహిళా అధ్యయనం అందరికి చేరకపోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కోర్సుని ఒక పేపర్ లాగా కాకుండా పూర్తి సబ్జెక్టుగా అన్ని యూనివర్సిటీలలో వచ్చే ఏడాది ప్రవేశపెట్టాలి. ప్రత్యేక అధ్యాపకులను కూడా నియమించాలి. కనీసం



ఈ అధ్యయన శాస్త్రం వలన కొంతయినా సమాజంలో మన చుట్టూ ఉన్న మహిళలను గౌరవించి, రక్షణ కల్పిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని. తెలంగాణలో కాకతీయ యూనివర్సిటీ లో ఉండే జెండర్ స్టడీస్ కోర్స్ ని రద్దు చేశారు దాన్ని కూడా వెంటనే పునరుద్ధరించాలి. కోర్సు పూర్తి చేసిన వారికి పి హెచ్ డి అవకాశం కల్పించాలని అన్ని యూనివర్సిటీలలో కూడా జెండర్ స్టడీస్ కోర్స్ ని ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొరమని దీనికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్గా ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సానుకూలంగా స్పందించి వచ్చే ఆకడమిక్ లో జెండర్ స్టడీస్ ని పూర్తి సబ్జెక్ట్ గా తీసుకువచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మూల.సురేందర్, చిర్రా రాజ్ కుమార్, బి. కరుణాకర్ ఉన్నారు. తెలంగాణ మహిళ భద్రత విభాగం డీ జీ శిఖా గోయల్ ఆధ్వర్యంలో లింగ సమానత్వం పై జెడ్ పి హెచ్ ఎస్ ఉప్పల్,జెడ్ పి హెచ్ ఎస్ నగోల్,జెడ్ పి హెచ్ ఎస్ రామంతపూర్ ల్లోని 8.9 వ తరగతులకు చెందిన 1.036 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు అందులో భాగంగా జెండర్ స్టడీస్ పూర్తి చేసిన వారికి ఈ ప్రాజెక్టు లో భాగస్వాములు చేసుకోవాలని వినతిపత్రాన్ని ఇస్తున్న జెండర్ స్టడీస్ విద్యార్థి నాయకులు సోరుపాక అనిల్ కుమార్, మూల.సురేందర్, సి హెచ్, రాజ్ కుమార్, బి కరుణాకర్.

# పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలి

**– రోడ్డు భద్రత మాసోత్సవాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి**

**– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, సంబధిత అధికారులతో కలిసి విద్యాశాఖ, రోడ్డు భద్రత జాతీయ మాసోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ అన్ని పాఠశాలలు వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ప్రతి సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో అత్యుత్తమ బోధనలు అందించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థుల యొక్క నైపుణ్యతలను వెలికి తీసి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ర్యాలీలు కరపత్రల, సాంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచనలు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని ప్రచారం నిర్వహిస్తూ, సామాజిక మాధ్యమాలు రేడియో లోకల్ చానల్స్ ద్వారా, ఆటో లారీ బస్ ఆర్టీసీ డ్రైవర్స్ లకు ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను



గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు, బయ్యారం మండలం నామాలపాడు వద్ద అతి ప్రమాదకరంగా ఉన్న ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ లైసెన్స్ తదితర వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, రవాణా శాఖ, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి, డీఎస్పీ తిరుపతిరావు, ఆర్టీవో జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, అన్ని వసతి గృహాల హెచ్ డబ్ల్యు ఓ లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్, మండల విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపర్తిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు

**– గవర్నర్ దత్తత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన**

**– జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్**

ములుగు జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. గురువారం తాడువాయి మండలంలోని కొండపర్తి గ్రామంలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లాలోని ఒక గ్రామంను దత్తత తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి గవర్నర్ కొండపర్తి గ్రామంను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించరని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడం చాలా అదృష్టంమని అన్నారు. గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం ద్వారా మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. స్కూల్ అంగన్వాడి భవనాలకు కాంపౌండ్



వాల్, టాయిలెట్స్, వాటర్ సప్లై ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరగతి గదులలో ద్యూయల్ డేస్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు, డ్రైనేజ్ నిర్మించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడని త్వరలో ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షలు మంజూరు అవుతాయని, ఇండ్లు నిర్మించుకోవడానికి గ్రామ ప్రజలు అందరు కలిసి ఒక ప్రణాళిక రూపొందించు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దూరదర్శన్ (డిడి యాదగిరి) ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం





హనుమకొండ, జనవరి 09 (తీన్మార్ న్యూస్): హనుమకొండలోని చారిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ వేయి స్తంభాల రుద్రేశ్వరాలయంలో దూరదర్శన్ (డిడి యాదగిరి) వారి ఆధ్వర్యంలో ఆట పాట కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. వివిధ రకాలైన వేషధారణతో భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను వెలికి తీసే విధంగా మరుగును పడ్డ కళా రూపాలు గుర్తుచేసేలా జానపద గీతాలాపన మరియు సరదా కథలు, మంద యక్షగానం, ఒగ్గు కథ, చిందు యక్షగానం వంటి కళారూపాలను ప్రముఖులైన ఆర్టిస్టులతో "ఆట పాట" ఎపిసోడ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ యాజమాన్యం ప్రోగ్రాం నిర్మాత మధు రాయిడు, ఏ.వి నాగేశ్వరరావు, ఎం. పల్లాస్ వార్ రావు దూరదర్శన్ టీం పాల్గొన్నారు.

# మహిళాల జీవితాల్లో వెలుగులు నింపిన షేక్ ఫాతిమా

ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

హనుమకొండ కేయు, జనవరి 09 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం దగ్గర భారత దేశాపు మొదటి మైనారిటీ మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతినీ ఏబీఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ముఖ్యతిధిగా ఏబీఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులుమంద నరేష్ హాజరై షేక్ ఫాతిమా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి సారిగా మైనారిటీ మహిళలకు చదువు చెప్పిన ఏకైక వ్యక్తి షేక్ ఫాతిమా అని అన్నారు దేశంలో పూలే దంపతులకు అండగా నిలిచినా గొప్ప మానవతా వాది అని అన్నారు పూలే దంపతులు అణగారిన వర్గాల ప్రజలకు చదువు చెప్తున్నా క్రమంలో పూలే గ్రామానికి చెందిన అగ్రకులలాకు చెందిన వ్యక్తులు పూలే దంపతులను ఇల్లు ఖాళీ చేయించినప్పుడు షేక్ ఫాతిమా పూలే దంపతులను అక్కున చేర్చుకొని వారి ఇంట్లో ఆశ్రమం కలిపించి ఎంతోమంది కి చదువు నేర్పించిన ఆమె కూడ సావిత్రి భాయ్ పూలే దగ్గర చదువు నేర్చుకొని మహిళలకు చదువు చెప్పడానికి సావిత్రి భాయ్ పూలేతో కలిసి వెళ్లి మహిళలకు చదువు చెప్పి భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు తెచ్చుకోవడం జరిగింది మైనారిటీ మహిళలకు



కాకుండా అట్టడుగు వర్గాల మహిళలకు కూడ చదువు చెప్పడం జరిగింది షేక్ ఫాతిమా ముంబై లో రెండు పాఠశాలలు ఏర్పాటు చేసి ఎంతోమంది మంది మహిళకు చదువు నేర్పుతూ వారిని చైతన్య పరిచినా గొప్ప వ్యక్తి షేక్ ఫాతిమా కాబట్టి సావిత్రి భాయ్ పూలే లాగానే భారత దేశంలో ప్రజలు షేక్ ఫాతిమాని సావిత్రి భాయ్ పూలేతో సమానంగా భావించాలని ఆమె ఆశయాలు సాదించాలనీ మంద నరేష్ అన్నారు ఈ సమావేశం ఎబీ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయు నాయకులు శ్రవణ్ ప్రణయ్ కిరణ్ కుమార్ చంటి గోవిందు రవి సురేష్ లాల్ సాయి ప్రసన్న తేజా ఉమా శిరీష పావని తదితరులు పాల్గొన్నారు

# పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలి

మహబూబాబాద్ జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలిపెరిగిన ఆయిల్ పామ్ గెలల ధరలు ఆయిల్ పామ్ గెలలు ఒక టన్నుకు రూ.20,506/- పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు: నెల నెలా పెరుగుతున్న ఆయిల్ పామ్ గెలల ధరలు – ఎకరానికి రూ. 51,000/ – ప్రభుత్వ రాయితీ ప్రోత్సాహం గురువారం నాడు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మహబూబాబాద్ జిల్లా వారు ఉద్యాన అధికారులకు, బిందు సేద్య ప్రతినిధులకు, ఆయిల్ ఫెడ్ క్షేత్ర అధికారులకు జిల్లా ప్రగతిపై సమీక్ష నిర్వహించి, జిల్లా ను ఆయిల్ పామ్ హబ్ గా మార్చేందుకు ఆయిల్ పామ్ విస్తరణకు నిత్యం శ్రమించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ జినుగు మరియన్నతో పాటు ఎ. జె. శాంతి ప్రియదర్శిని, ఉద్యాన అధికారి, మహబూబాబాద్, ఆర్. శాంతి ప్రియ, ఉద్యాన అధికారి, డోర్నకల్, ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్, జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారి సి. హెచ్. రాములు, ఆయిల్ ఫెడ్ క్షేత్ర అధికారులు మరియు బిందు సేద్య ప్రతినిధులు మొదలైన వారు పాల్గొన్నారు. ప్రతి రైతు పొలం



గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.

# ఆర్టీఐ పిసి దామర్ గిద్ద మండల కమిటీ ఎన్నిక

**– సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టీఐ కమిషనర్ లను నియమించాలి**

**– ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**



దామరగిద్ద, జనవరి 09 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండల కేంద్రంలో నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, దామరగిద్ద మండల అధ్యక్షుడిగా బ్రహ్మయ్య ని అలాగే ఉపాధ్యక్షులుగా మహిపాల్ , ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా అచలానందం, యూత్ కన్వీనర్ గా మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా ఉషానప్ప ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఆర్టీఐ పిసి రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు, మరి ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తాము. సమాచారం కోసం దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. అలాగే హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశాను సారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలి అని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ప్రజా పాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, జిల్లా సభ్యులు వెంకటేష్, ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# షేక్ ఫాతిమా పేరుతో విద్యాలయాలు స్థాపించాలి

**– బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ జనంపల్లి వినోద్ కుమార్**



దేవరకద్ర ప్రతినిధి,జనవరి09(తీన్మార్ న్యూస్)

వనపర్తి జిల్లా కొత్తకోట మండలం మున్సిపాలిటీ 15వ వార్డు మదీనా నగర్ కమాన్ లో బహుజన నాయకులు ఏర్పాటు చేసిన షేక్ ఫాతిమా జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఎస్పీ దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ జనంపల్లి వినోద్ కుమార్.ఈ సందర్భంగా షేక్ ఫాతిమాకు నివాళులు అర్పించారు. అనంతరం,వారు మాట్లాడుతూ.. భారతదేశపు ముస్లిం మహిళలకు మరియు ఇతర సామాజిక వర్గాల మహిళలకు సావిత్రిబాయి పూలే తో కలిసి ఉపాధ్యాయురాలిగా సేవలు అందించారని తెలిపారు.మహాత్మ జ్యోతి బాపూలే దంపతులు చేస్తున్న సంఘసంస్కరణలో తోడ్పాటున అందించారనీ, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం బహుజనులుగా మన అందరి బాధ్యత అని వారిని కొనియాడారు.సంస్కర్తగా, సామాజికంగా అనేక ఉద్యమాలు చేయడంలో కృషి చేశారు.షేక్ ఫాతిమా ఆధునిక భారతదేశ తొలి ముస్లిం టీచర్ అనే విషయం సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేకి రాసిన లేఖలో బయట పడిందని కోరారు. మహిళలకు పాఠశాలలు పెట్టేందుకు, కులవివక్షను వ్యతిరేకిస్తున్న వెళ్లగొట్టినప్పుడు వారికి ఆశ్రయం ఇవ్వడమే గాక ఇంటిలోని ఒక భాగాన్ని పాఠశాలగా ఇచ్చిన ఉదాత్తురాలు షేక్ ఫాతిమ అని ఆమెను స్మరించుకున్నారు.షేక్ ఫాతిమా చేసిన సామాజిక కార్యక్రమాలను గుర్తించి వారి చేసిన సేవలు ప్రస్తావనాన్ని పాఠశాల పుస్తకాలలో చేర్చినందుకు భావితరాలకు తెలిసే విధంగా కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం కూడా షేక్ ఫాతిమా ఔదార్యాన్ని గుర్తించి ఆమె పేరున విద్యాలయాలు, కళాశాలలు,యూనివర్సిటీలు స్థాపించాలని భావితరాలకు తెలిసే విధంగా ఆమె జీవిత చరిత్రను తెలంగాణ పాఠంశాలలో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.తెలంగాణలోని మైనార్టీ గురుకులాలకు షేక్ ఫాతిమా పేరును పెట్టాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన మైనార్టీ నాయకులు సలీం, లతీఫ్, ముజీబ్, అశ్వక్, ఇమ్రాన్ ఖాన్, ఖాజా కుద్బుద్దిన్, మహమూద్ హబీబ్ ,యునుస్, స్టీఫెన్, కిరణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంస్కృతిక సంబరాలను జయప్రదం చేయండి

**– ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న**



సూర్యాపేట, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ఈనెల 23,24 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ప్రజానాట్యమండలి ప్రజా సాంస్కృతిక సంబరాలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభల సందర్భంగాఈనెల 23 ,24 తేదీలలో సంగారెడ్డిలో జరిగే ప్రజా సంస్కృతిక సంబరాల సందర్భంగా ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రదర్శన కోసం వెళుతున్నకళాకారునికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.50 సంవత్సరాలు పైపడ్డ కళాకారులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో కళాకారులకు అవకాశం కల్పించాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి ఆడిటోరియంనిర్మించాలని డిమాండ్ చేశారు. దీనికోసం రాబోయే కాలంలో పోరాటాలకు ప్రజానాట్యమండి కళాకారులు, జానపద కళాకారులుసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, ఉపాధ్యక్షులు మామిడి నాగ సైదులు ,పఠాన్ మహబూబలి ,సహాయ కార్యదర్శినందిపాటి సతీష్, జిల్లా కమిటీ సభ్యులు దున్నభిమన్యు ,జనంపల్లి సాయికుమార్ ,కందుకూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

**– ఆర్థిక క్రమశిక్షణని పాటించాలి**

**– మదనాపూర్ ఎమ్మార్వో అబ్రహం లింకన్**



ఆత్మకూరు జనవరి 08 తీన్మార్ న్యూస్:– వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా ఎమ్మార్వో అబ్రహం లింకన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్రహం లింకన్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఆర్థిక అక్షరాస్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే బ్యాంకు సేవలను చక్కగా వినియోగించుకొని భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి మరియు చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మదనాపూర్ ఏపిఎం కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. మదనాపూర్ జడ్పీహెచ్ హైస్కూల్ హెడ్మాస్టర్ మద్దిలేటి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని ఇలాంటి కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలియజేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ తప్పకుండా వినియోగించుకొని ఆర్థిక అక్షరాస్యత పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కానిస్టేబుల్ శివ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సైబర్ నేరాలు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏదైనా మోసానికి గురైతే తక్షణమే 1 9 3 0 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ ఉద్గం పోర్టల్ మరియు విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ మస్తానయ్య గారు మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా %ఛామీద్,ౌవీజీజీద్% మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ బీచుపల్లి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

**– విద్యావంతులైన యువతను ప్రోత్సహించండి : ధర్మార్జున్**



సూర్యాపేట, జనవరి 09 (తీన్మార్ న్యూస్): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి తెలంగాణ జన సమితి కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మార్జున్ పిలుపునిచ్చారు.గురువారం సూర్యాపేట పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సూర్యాపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతు స్థానిక సంస్థలలో విద్యావ%శీ%తులైన నిజాయితీపరులైన యువకులను రాజకీయాలకు తీసుకొచ్చి వారిని ప్రోత్సహించి ఎన్నికల్లో నిలబెట్టాలని ఆయన పార్టీ నాయకులను కోరారు. నేటి పరిస్థితుల్లో రాజకీయాలు కొంతమంది చేతిలోనే బందీ అయిపోయి డబ్బులు మద్యం పంచడమే ఎజెండాగా నడుస్తుందని వీటికి భయపడి విద్యావంతులయిన యువకులు రాజకీయాలకు దూరంగా పారిపోతున్న పరిస్థితి ఉన్నదని ఈ పరిస్థితిని మార్చుట కొరకు జన సమితి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామాలలో నిత్య పైరవీకారులు వివిధ దాన్దాలు చేసే వ్యక్తులు ఎన్నికలను గందరగోళపరుస్తూ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తారని వీటన్నింటి పట్ల అప్రమత్తంగా ఉండి నిరంతరం ప్రజలను చైతన్యవంతులు చేసే కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్. పార్టీ జిల్లా కార్యద్శి బొడ్డు కిరణ్ గౌడ్ ,రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి , ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకురి గోపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, పెంపహాడ్ మండల కన్వీనర్ పాను గోత్ సూర్యనారాయణ , చివ్వేమ్ల మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయక్ , విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్, సూర్యాపేట మండల కోఆర్డినేటర్ ఏనుగు మదుసూధన్ రెడ్డి ,యువజన సమితి నియోజకవర్గ కన్వీనర్ బానోత్ సైదా నాయక్, పార్టీ జిల్లా నాయకులు మల్సూర్, పట్టణ ఎస్టీ సెల్ కన్వీనర్ దేవత సతీష్, మైనార్టీ సెల్ నాయకులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కౌన్సిలింగ్ కొరకు 14416 టోల్ ఫ్రీ నెంబర్..




ఆదిలాబాద్ టౌన్: ప్రతి ఒక్కరూ పొగాకు రహిత యువ సమాజాన్ని నిర్మించడాని కృషి చేయాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. పొగాకు రహిత విద్యాసంస్థల ఏర్పాటులో భాగంగా గురువారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత పొగాకు ఉత్పత్తులకు ఎక్కువగా అలవాటు పడుతున్నారని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వాడకం వలన కలిగే అనర్థాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి దూరంగా ఉండాలంటే పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని మానేయాలని తెలిపారు. సిగరెట్లు తాగడం, గుట్కా, కైని, అంబర్ లాంటి పదార్థాలు వాడటం వలన నోటికాన్సర్ తో పాటు అనేక ఇతర సమస్యలు వస్తాయని తెలిపారు. మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం వారిచే అమ్మించడం కొట్పా చట్టం ప్రకారం నేరమని తెలిపారు. ఎవరైనా మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ పిల్లలు ఎవరైనా పొగాకు ఉత్పత్తులు వాడినట్లు తల్లిదండ్రులు గుర్తిస్తే తమ దగ్గర్లోని మానసిక నిపుణుల వద్దకు తీసుకు వెళ్లాలని సూచించారు. 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఉచిత కౌన్సిలింగ్ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ అతిక్ బేగం, వైస్ ప్రిన్సిపాల్ రఘు, అధ్యాపకులు చవాన్ అనిత, సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**– వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి**

**– సూర్యాపేటలో రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం**

**– అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



సూర్యాపేట జిల్లా, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీని ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడలి ఎన్టీఆర్ పార్క్ దగ్గర బైక్ ర్యాలి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదర్భంగా మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా



వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, సూర్యాపేట టూవిలర్స్ అసోసియేషన్ వారు అందజేసిన హెల్మెట్ లు కలెక్టర్ అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించారు. అనంతరం ర్యాలీ ప్రాధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ యస్పి నాగేశ్వరరావు, డీఎస్పీ రవి, సిఐలు వీరరాఘవులు, రాజశేఖర్, రెడ్డి ఆర్ టిఓ సురెష్ రేడ్డి,ఎంవీఐ లు యస్.జయప్రకాష్ రెడ్డి , ఎ.ఆధిత్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఉద్యమిస్తాం




ఆదిలాబాద్ టౌన్: గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఉద్యమాలు నిర్వహిస్తామని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మిడియా సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎండి అల్తాఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి హాజరై మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజన జనాభా అధికంగా ఉన్న జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చెయ్యకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమన్నారు. ములుగు జిల్లాలో పేరుకే గిరిజన యూనివర్సిటీని నడుపుతుందని, పూర్తిస్థాయిలో యూనివర్సిటీని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తర్వాత చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పేరుకు మాత్రమే గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించారు తప్ప దాని అభివృద్ధి చేయడంలో విఫలమైందని అన్నారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను మొత్తం కార్పొరేట్ శక్తుల కట్టబెట్ట కుట్ర చేస్తుందని తక్షణమే నూతన జాతీయ విద్యా అమలు చేయడాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం పరిపాలన సంవత్సరం పూర్తయినప్పటికీ పూర్తిస్థాయిలో విద్యార్థులకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఇవ్వడంలో విఫలమైందని అన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరచిపోయి పరిపాలించడం సిగ్గుచేటు అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయడమే భారంగా మారిందని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతనంగా అమలు చేస్తున్న మెనూను పూర్తిస్థాయిలో అమలు చేసే బాధ్యతను కలెక్టర్లకు అప్పజెప్పడం పునరాలోచించాలని అన్నారు భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యావేత్తల కవితల పట్ల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదం తిరుపతి జిల్లా కార్యదర్శి ఆత్రం నగేష్, షేక్ అల్తాఫ్, ఖాసీఫ్, శామీర్, మాషి, నందు, రమేష్ నాయకులు

## గత నెలలోనే హెచ్ఎంపీవీ 11 కేసులు గుర్తింపు

హైదరాబాద్: దేశంలో హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ బారిన పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముంబైలో మరో వైరస్ కేసు నిర్ధారణ అయింది. గత కొన్ని రోజులుగా పోవాయ్‌లోని హీరానందని హాస్పిటల్‌లో ఆరు నెలల పాప చికిత్స తీసుకుంటుంది. అయితే తాజాగా ఆ పాపకు కొత్త ర్యాపిడ్ పీసీఆర్ టెస్ట్ చేయగా హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ)బారిన పడినట్లు గుర్తించారు. విపరీతమైన దగ్గు, ఛాతీలో ఇబ్బంది, ఆక్సిజన్ స్థాయిలు 84 శాతానికి పడిపోవడంతో జనవరి 1న పాపను ఆస్పత్రిలో చేర్చారు. ఈ వైరస్‌కు నిర్దిష్ట చికిత్స లేనందున, శిశువుకు ఐసియులో బ్రోంకోడైలేటర్స్‌తో లక్షణాలతో చికిత్స అందించినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఐదు రోజుల తర్వాత పాపను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు.అయితే ఈ పాపకు సంబంధించి ఃఓఅ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎటువంటి నివేదికను అందుకోలేదని చెప్పారు. అయితే ఎక్కువ మంది ఇన్ఫ్లుఎంజా తీవ్రమైన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతుండడంతో పర్యవేక్షణను పెంచామని పేర్కొంది.మరోవైపు తెలంగాణలో ఇప్పటికే ఈ హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ అడుగు పెట్టినట్లు మంగళవారం ఓ ప్రైవేట్ లేబొరేటరీ వెల్లడించింది. రాష్ట్రంలో హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు నమోదు కాలేదన్న తెలంగాణ ప్రజారోగ్య శాఖ వాదనలకు భిన్నంగా గత నెలలో 11 మంది హెచ్ఎంపీవీ పాజిటివ్ ఇన్‌ఫెక్షన్‌లను గుర్తించినట్లు ప్రకటించి సంచలనం సృష్టించింది.హైదరాబాద్‌లోని ప్రైవేట్ లేబొరేటరీ మణి మైక్రోబయోలాజికల్ లాబొరేటరీ వివిధ వైరల్ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్న రోగుల 258 శ్వాసకోశ శాంపిల్స్ ను పరీక్షలు నిర్వహించింది. ఈ 205 శాంపిల్స్ లో ఎక్కువగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పాజిటివ్ గా నిర్ధారణ అయింది. 2024 డిసెంబర్ నెలకి సంబందించిన మణి మైక్రోబయాలజీ లాబొరేటరీకి చెందిన రెస్పిరేటరీ వైరల్ న్యూమోనియా ప్యానెల్ డేటా ప్రకారం పదకొండు శాంపిల్స్‌లో హెచ్ఎంపీవీ పాజిటివ్‌గా తేలింది. అంతేకాదు ఈ హెచ్ఎంపీవీకి పాజిటివ్‌గా తేలిన కేసులన్నీ కూడా కోలుకున్నాయి.అయితే ఈ హెచ్ఎంపీవీఏదో కొత్త వైరస్ అని ప్రజలు భయపడవద్దు అని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ చెప్పింది. చాలా కాలంగా భారతదేశంలో హెచ్ఎంపీవీ ఉందని స్పష్టం చేసింది. అంతేకాదు 2001 నుంచి ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఉన్నందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీవాస్తవ ఉద్ఘాటించారు.

## కరీంనగర్ జిల్లాలో టెక్నికల్ యూనివర్సిటీ

కరీంగనర్: కరీంనగర్ జిల్లాలో టెక్నికల్ యూనివర్సిటీని స్థాపించాలని బండి సంజయ్ కేంద్రాన్ని కోరారు. కరీంనగర్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ని ఢిల్లీలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో ఇంజినీరింగ్ మరియు పాలిటెక్నిక్ కోర్సులు చేసే విద్యార్థులకు టెక్నికల్ యూనివర్సిటీ వల్ల నైపుణ్య అభివృద్ధి, టెక్నికల్ విద్య లభిస్తుందని వివరించారు.మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న పీవీ నర్సింహారావు గారి స్వస్థలం వంగరలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చెయ్యాలని కేంద్ర మంత్రిని బండి సంజయ్ కోరారు. తెలంగాణ లో కొత్తగా 18 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అందులో హనుమకొండ జిల్లా ప్రస్తావన లేకపోవడంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని బండి సంజయ్ తెలిపారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని వంగరలో, సిరిసిల్లలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించి నట్లు ట్వీట్ చేశారు. భేటీ సందర్భంగా దిగిన ఫొటోలను షేర్ చేశారు. ఎడ్యుకేషనల్ హబ్ గా కరీంనగర్ కరీంనగర్ ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చడమే లక్ష్యంగా కరీంనగర్ టౌన్, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్, మనకొండూర్, గంగాధర, రామడుగు, తిమ్మాపూర్, గన్నేరు వరం, హుజూరాబాద్, వీనవంక, చొప్పదండి, ఎల్లందకుంట, శంకర పట్నం, చిగురుమామిడి, సైదాపూర్, జమ్మికుంట మండలాల్లో పీఎం శ్రీ కింద పాఠశాలలను ఏర్పాటు చెయ్యాలని ధర్మేంద్ర ప్రదాన్ ను స్థానిక ఎంపీగా బండి సంజయ్ కోరారు. పీఎం శ్రీ పథకం కింద సిరిసిల్ల జిల్లాలో ఎంపిక చేసిన 16 పాఠశాలలు, కరీంనగర్ జిల్లాలో ఎంపిక చేసిన 24 ప్రభుత్వ పాఠశాలలో ప్రతి స్కూల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన బోధన కోసం రూ.40 లక్షల చొప్పున నిధులు అందించాలని కోరారు. తాను చేసిన పలు అభ్యర్థనల పట్ల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సానుకూలంగా స్పందించారని, తన వినతిపత్రంలోని అంశాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బండి సంజయ్ వెల్లడించారు.

## త్వరలో మధిర లో సబ్ జైలు ఇక ప్లాస్టిక్ రహిత జైళ్లు

హైదరాబాద్: తెలంగాణ జైళ్ల శాఖ వార్షిక నివేదికను ఆ శాఖ డీజీ సౌమ్య మిశ్రా వివరించారు. చంచల్ గూడ లోని జైళ్ల శాఖ సికాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు చివరిసారిగా 2019 లో అన్యూల్ మీట్ ఏర్పాటు చేశాం.2024 లో జైల్ అదాలత్ లో 1045 లో అవకాశం కల్పించాం.2650 మంది ఖైదీలు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను 213 మందిని విడుదల చేశాం. 2024 లో 8 మంది ఖైదీలకు బ్యాంక్ లోన్స్ ఇచ్చాం. జైల్లో ఉండి 750 మంది డిగ్రీ పూర్తి చేశారు. 225 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్ట పొందారు. జైల్లో ఉన్న ఖైదీల ద్వారా ఇంటికి అవసరమైన పరికరాలను ఖైదీలతో తయారు చేయించాం. ఖైదీల నుండి టైలరింగ్,ప్రింటింగ్ ప్రెస్ బేకరి యూనిటి,పౌల్ట్రీ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేశాం. జైల్లో ఉన్న ఖైదీలకు ఉపాధి కల్పనకు అవసరమైన జాతీయ చమురు కంపెనీలతో 29 అవుట్ లే అవుట్ లెట్ల ను ఏర్పాటు చేశాం. 2024 లో జైల్ శాఖలో 126 మందిని రిక్రూట్ చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్ల శాఖలో 58 మందికి పదోన్నతులను కల్పించామని అన్నారు. త్వరలో మధిర లో సబ్ జైల్ వస్తుంది. కొత్తగా వచ్చిన క్రిమినల్ చట్టాల బుక్ ను తెలంగాణ జైళ్ల శాఖ నల్సార్ యూనివ్సిటీ సహకారంతో సిద్ధం చేశాం. నుమయిష్ ఎగ్జిబిషన్ లో మా స్టాల్ ఏర్పాటు చేశాం. గతంలో నుమయిష్ ఎగ్జిబిషన్ లో మా స్టాల్ కి అవార్డు వచ్చింది. జైల్లో ప్లాస్టిక్ రహిత జైల్ గా చేస్తున్నాం. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ బానిసైన వారికి సెంటర్లో ఏర్పాటు చేశారు... హైదరాబాద్, చర్లపల్లి, సంగారెడ్డి, నిజామాబాద్ ,త్వరలోనే సెంటర్లో అందుబాటులోకి రానున్నాయి. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న జైళ్లను మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో జైళ్ల శాఖ ఐజి లు రాజేష్ మురళీ బాబు. డీఐజీలు శ్రీనివాస్, పత్.జైలు సుపరిటెండేనీట్లు శివకుమార్ గౌడ్, రామ చంద్రం, వెంకట లక్ష్మీ పాల్గొన్నారు

## ఫార్ములా ఈ రేస్ కేసులో టాప్ గేర్‌లో ఎంక్వైరీ..

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాన్ని షేక్ చేస్తోన్న ఫార్ములా ఈ రేసు కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఫార్ములా ఈ రేస్ ఎంక్వైరీపైనే ఏసీబీ, ఈడీ ఆఫీసులు ఫుల్ ఫోకస్ పెట్టాయి. నిందితులుగా ఉన్న అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి. డబ్బుల బదిలీలో కీలకంగా వ్యవహరించిన బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ విచారించింది. ఫెమా ఉల్లంఘన, మనీలాండరింగ్ కోణంలోనే విచారణ జరిగింది. ఎఫ్ఈవో కంపెనీకి డాలర్లలో చెల్లించేందుకు ఆర్‌బీఐ అనుమతి తీసుకోకపోవడంపై ఈడీ ఫోకస్ పెట్టింది. అనుమతులు లేకుండా 55 కోట్లు ఎఫ్ఈఓకి బదిలీ చేయడంపై ఈడీ ఆరా తీసింది.అయితే తమకున్న పరిధిలోనే డబ్బులను బదిలీ చేశామని ఈడీ ముందు హెచ్ఎండీఏ అధికారి బీఎల్ఎన్ రెడ్డి చెప్పారు. ఉన్నతాధికారుల అనుమతితోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా డబ్బులు బదిలీ చేసినట్టు ఈడీకి సమాచారం ఇచ్చారు బీఎల్ఎన్ రెడ్డి. 46 కోట్ల రూపాయలను విదేశీ మారక దవ్యం రూపంలో చెల్లించినట్టు ఈడీ ముందు స్పష్టం చేశారు. రెండవ దఫా రేసింగ్‌కు ఆటంకం లేకుండా ఉండేందుకు చెల్లింపులు చేశామని ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రెండవ దఫా రేసింగ్ అడ్వాన్స్ చెల్లించకపోతే రేసు రద్దయ్యే అవకాశం ఉండటంతోనే డబ్బులు చెల్లించామని ఈడీ ముందు స్టేట్మెంట్ ఇచ్చినట్టు సమాచారం. రేస్ సక్రమంగా నిర్వహించేందుకు స్పాన్సర్ లేకపోవడంతో ఊఓఆంనే రంగంలో దిగి డబ్బులు చెల్లించింనట్టు ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి వివరించారు.ఫార్ములా-ఈ రేస్ కేసులో ఏ2గా ఉన్న అరవింద్‌కుమార్‌ను ఏసీబీ విచారించింది. గతంలో పురపాలక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న అరవింద్.. అగ్రిమెంట్ సమయంలో కీలకంగా వ్యవహరించారు. ఈ కేసులో దానకిషోర్ స్టేట్‌మెంట్ ఆధారంగా అరవింద్‌ను ఏసీబీ విచారించింది. హైదరాబాద్‌లో సీజన్ 2 నిర్వహణ కోసం ఊఓఆంపై అదనపు భారం ఎందుకు మోపారు? గవర్నర్ అనుమతి లేకుండా మొదటి అగ్రిమెంట్‌ను ఎందుకు రద్దు చేశారు? రెండో అగ్రిమెంట్ చేసుకునే సమయంలో కాంపిటెంట్ అథారిటీకి ఎందుకు చెప్పలేదు? ఎన్నికల కోడ్ అమల్లో సమయంలో అగ్రిమెంట్ ఎందుకు చేసుకున్నారు? ఊఓఆం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు? వంటి ప్రశ్నలను అరవింద్ కుమార్‌పై ఏసీబీ సంధించింది.

## మీడియా హక్కులు కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం రావాలి**

**- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

**- బస్తర్ మృతుడు చంద్రకార్ కు నివాళి**



, పెద్దపల్లి: మీడియా హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ లో హత్యకు గురైన జర్నలిస్టు చంద్రకార్ కు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నివాళులర్పించారు. టీయుడబ్ల్యూజె దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీనర్ సీపెల్లి రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాసు. అశోక్, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ముదిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, రైతు సంఘం నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ పీపుల్స్ జేఏసి నాయకులు పొన్నం రాజమల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం మాట్లాడుతూ బస్థర్ లో జర్నలిస్టు చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, హత్యలు నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అభిప్రాయ పడ్డారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న పాలకులు దోపిడీదారులు అక్రమాలను వెలుగులోకి తీస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం ఆటవిక చర్యలని అన్నారు. ప్రజల జీవన విధానాన్ని ధ్వంసం చేస్తున్న వారి అక్రమాలను మీడియా వెలుగులోకి తీస్తుంటే తట్టుకోలేని అక్రమార్కులు రాజ్యం ముసుగులో దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వా మ్యం పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజ్యం కుట్రలను తిప్పికొట్టడంలో జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని సూచించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వా మ్యంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి, అశోక్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘాలకు అతీతంగా కలిసి కట్టుగా పోరాడుదామని అన్నారు. పాలకులు ద్వంద వైఖరి విడనాడి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పై దాడులను అరికట్టేలా ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన జర్నలిస్టు అమరులకు నివాళు లర్పిం చారు. సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొమ్మటి రాజేష్, జిలకర రమేష్, మొదుంపల్లి సాగర్, ఈదునూరు జైపాల్, జాపతి సంజీవ్, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే.

మెట్ పల్లి : వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు.మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ కార్యాలయంను కళా నగర్ లో ఆర్డీవో, డి.ఎస్పీ లు ప్రారంభించారు. అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ, రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను ఆర్డీవో, డి.ఎస్పీ లు ఆవిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డులను ఆర్డీవో, డి.ఎస్పీ,లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, డి.ఎస్.పి.రాములు, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567ఉందని, వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు. మెట్ పల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని, దేశ సంపద అని అన్నారు. పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజేన్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

సీనియర్ సిటీనేజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ తమదేనన్నారు.తమ అస్సోసి యేషన్ ప్రతిని ధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వం కు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కూతుర్లు, కోడళ్లకు కౌన్సెలింగ్‌లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు..ఆదర్శ ప్రజా ఆర్డీవో గా మెట్ పల్లి ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చికున్నారని, వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణ లో డి.ఎస్పీ రాములు సేవలు ఆదర్శనీయ మన్నారు.ఇటీవల వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్‌లో నిరాదరణకు గురయ్యే వయోధికులు తమ అసోసియే షన్ ను సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,ఎం.డి.యాకూబ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌదాల కమలాకర్, కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి, సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి,వడ్రంగి సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య, మెట్ పల్లి ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం.....

**- ఎమ్మెల్యే విజయ రవ్మణ రావు**



పెద్దపల్లి ప్రతినిధి: దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు, ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు అన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగుల ను ఎంపిక చేసామని , ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకారణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదల సమస్యలను గుర్తించేందుకు మన పెద్దపల్లి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 నుంచి మేడారం జాతర

హైదరాబాద్: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతర తేదీ ఖరారైంది. ఫిబ్రవరి 12 నుంచి ఫిబ్రవరి 15వరకు మేడారం మినీ జాతర జరగనుందంటూ 2024 అక్టోబర్‌లోనే మేడారం ఆలయ ట్రస్టు షెడ్యూల్‌ను ప్రకటించింది. జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారభించాలని మేడారం పూజారుల సంఘం రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులనుకోరింది. కాగా తాజాగా ఈ జాతర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష చేపట్టారు. భక్తులకు సౌకర్యాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు హాజరయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సీతక్క, అధికారులను ఆదేశించారు. మేడారం పూజారుల ప్రకారం, నాలుగు రోజులపాటు జరగనున్న ఈ జాతరలో భాగంగా.. ఫిబ్రవరి 12న ఆలయ శుద్ధి, పూజలు, గ్రామ నిర్బంధంతో సహా ఆచారాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 13 న, సమ్మక్క - సారలమ్మ దేవతలను పసుపు, కుంకుమలతో పూజిస్తారు. ఫిబ్రవరి 14, 15న మండమెలిగే కార్యక్రమం జరగనుంది. రాష్ట్రప్రభుత్వం రెండేళ్లకు ఒకసారి మేడారం జాతరను నిర్వహిస్తుండగా.. భక్తుల అభ్యర్థన మేరకు ఇటీవలి కాలంలో మినీ జాతర (మండ మెలిగే)ను నిర్వహిస్తున్నారు. కాకతీయ రాజులకు ఎదురించి పోరాడిన ఆదివాసీ మహిళలు సమ్మక్క, సారక్కలను స్మరించుకునేందుకు ఈ జాతరను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం తాడ్వాయి మండలంలోని చిన్న



మేడారం గ్రామంలో నిర్వహించే సమ్మక్క-సారక్క జాతరకు గిరిజనలతో పాటు, పలు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు.తెలంగాణలో జరిగే ఈ అతిపెద్ద జాతరకు రాష్ట్రం నుంచి మాత్రమే కాకుండా మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్ఘఢ్ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. వనదేవతలకు బంగారం (బెల్లం) రూపంలో తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆ సమయంలో వనంలో కొలువైన వనదేవతకు జనం మధ్యకు రావడంతో అడవంతా జనసంద్రమవుతుంది. అయితే మహా జాతర నిర్వహించిన మరుసటి సంవత్సరం మినీ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనుంది. మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, రవాణా, భద్రత ఏర్పాట్లతో పాటు పలు ఏర్పాట్లు చేయనుంది.

# ఆకలి సంగతి ఏంటీ...?

మెదక్: వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులు అర్ధాకలి మధ్య చదువును కొనసా మెదక్ జిల్లా వ్యాప్తంగా 225 ఉన్నత పాఠశాలల్లో 10,389 మంది విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. ప్రతీరోజు ఉదయం 8:15 గంటలకు ప్రత్యేక తరగతులు ప్రారంభమై సాయంత్రం 5:30 వరకు కొనసాగుతున్నాయి. ఉదయం 8 గంటల వరకే పాఠశా విద్యార్థులు చేరుకుంటున్నారు. గ్రామా నుంచి వేలాది మం విద్యార్థులు ఆయా పాఠశాలలకు పదవ తరగతి చదివేందుకు వస్తున్నారు. ఉదయం త్వరగా వెళ్లాల్సి ఉండటతో ఇంటి వద్ద ఏమీ తినకుండానే పాఠశా వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. పాఠశాలలో మధ్యా 12.30 గంటల వరకే మధ్యాహ్న భోజనం పూర్తి చేసుకుంటున్నారు. తిరిగి తరగతులకు హాజరుకావడం, సాయం 5.30 గంటల వరకు చదువులు కొనసాగించడంతో నీరసించిపోతున్నారు. ఉదయం, సాయంత్రం ఫలహారం లేకపోవడంతో చదువుపై శ్రద్ధ కనబర్చడం లేదని వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేక తరగతులకు గాను ఫలహారాన్ని అందించేవారు. అయితే ఏడాది నుంచి విద్యార్థులు ఫలహారానికి నోచుకోవడం లేదు. మరో 53 రోజుల్లో పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండగా ఏకాగ్రత లోపించి అనుకున్న ఫలితాలను సాధించలేకపోతారనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిధులు మంజూరు చేయించి విద్యార్థులకు ఫలహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఫలహారం అందించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గతంలో జిల్లా కలెక్టరే తన నిధుల నుంచి ఒక్కో విద్యార్థికి రూ.5 చొప్పున కేటాయించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. తాజా సమాచారం ప్రకారం కలెక్టర్ వద్ద ఎలాంటి నిధులు లేవని, ప్రభుత్వ కార్యక్రమాల విషయంలో ఖర్చయినట్లు సమాచారం. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉదయం, సాయంత్రం ఫలహారం అందించేందుకు గాను ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకువచ్చి విద్యార్థుల ఆకలిని తీర్చాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఉపాధ్యాయులు కోరుతున్నారు. పదవ తరగతి ప్రత్యేక తరగతుల కోసం ప్రతిరోజు ఉద 4 కిలో మీటర్లు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నా. ఉదయం తొందరగా రావాల్సి ఉండటంతో ఇంట్లో తినకుండానే రావడంతో ఆకలితో చదువుకు ఆటంకం కలుగుతోంది. సాయంత్రం వరకు ఆకలిని తట్టు చదవాల్సి వస్తుంది. ఉదయం, సాయంత్రం ఫలహారం అందిస్తే బాగుంటుంది. ఉదయం నుంచి సాయం వరకు ప్రత్యేక తరగతులు ఉండటం వలన అల గురవుతున్నాం. సా 4 గంటలకు అల్పాహారం ఉంటే బాగుంటుంది. చాలామంది గ్రామా నుంచి కాలినడకన వస్తున్నారు. మా అవస్థను అర్థం చేసుకొని దాతలు, అధికారులు అల్పాహారం అందించేలా చర్య తీసుకోవాలి.

# నల్గొండ వర్శిటీలో గొడ్డు కారంతో లంచ్

## విద్యార్థినుల ఆందోళనలతో మార్పు...

నల్గొండ: పిల్లల చదువుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం.. అందరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో నిర్బంధ విద్య అమలు చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, కళాశాల విద్యార్థులకు కూడా కొన్ని రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నాయి. ఇక పేదలు కూడా ఉన్నత చదవులు చదువోకోవాలని ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తున్నాయి. ఇక యూనివర్సిటీల్లో చదువుకునే పిల్లలకే కేంద్రం యూసీసీ ద్వారా నిధులు అందిస్తోంది. భోజనంతో పాటు, చదువులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ వాటాగా సదుపాయాలు కల్పిస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో తెలంగాణలోని ఓ యూనివర్సిటీలో విద్యార్థులను ఖైదీలకన్నా అధ్వానంగా చూస్తున్నారు. గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. విద్యార్థులు ఈ దృశ్యాలను ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. నల్గొండలోని మహాత్మాగాంధీ యూనిర్సిటీ యాజమాన్యం విద్యార్థులను ఖైదీల్లా చూస్తోంది. హాస్టళ్లలో ఉండే ఆడ పిల్లలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం గొడ్డుకారంతో పెడుతున్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. అయినా యాజమాన్యం స్పందిచండం లేదు. ఖైదీలకు కూడా ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టరని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారంతో భోజనం చేయలేక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణవేణి హాస్టల్‌లోని విద్యార్థినులు భోజనం నిర్వాహకులతో గొడవకు దిగారు. రోజూ కారంతో టిఫిన్, భోజనం పెట్టడంపై యాజమాన్యం స్పందించకపోవడంతో విద్యార్థినులు నిర్వాహకులను నిలదీశారు. ఇలాంటి అన్నం ఎలా తినాలని ప్రశ్నించారు. మీ పిల్లలకు ఇలాగే పెడతారా అని నిలదీశారు. ప్రభుత్వాలు తమ కోసం కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నా తమకు ఎందుకు ఇలాంటి భోజనం పెడుతున్నారని ప్రశ్నించారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మహాత్మాగాంధీ యాజమాన్యం తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. విద్యార్థినులను పిల్లల్లా చూసు కోవాల్సిన యాజమాన్యం ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నారు. నిర్వాహకులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సాగు చేసే రైతులకే భరోసా

నిజామాబాద్: తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద ప్రతి ఎకరానికి రూ.12 వేలు ఆర్థిక సాయం చేస్తామని వెల్లడించింది. రైతు భరోసా ఇన్ని ఎకరాలకు మాత్రమే అనే పరిమితి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పథకం అమలుకు ప్రభుత్వం భారీ కసరత్తు చేసింది. రైతులు, రైతు సంఘాలతో సమావేశాలు నిర్వహించి...వారి అభిప్రాయాలు సేకరించారు. చివరకు ఎలాంటి పరిమితి లేకుండా సాగు చేస్తు?న్న ప్రతి ఎకరానికి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయం చేస్తున్న, సాగు చేసేందుకు అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాళ్లు, గుట్టలు, పరిశ్రమలకు ఇచ్చిన భూములు, రోడ్లు, వెంచర్లు వేసిన భూములకు రైతు భరోసా ఇవ్వమని స్పష్టం చేసింది. ఇలాంటి భూములున్న వారికి రైతు భరోసా దక్కదు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారికి పొలాలు ఉంటే వారికి కూడా రైతు భరోసా వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ పథకంపై పూర్తి విధి విధానాలు విడుదలైతే గానీ మరిన్ని విషయాలపై స్పష్టత రాదు. కేంద్ర ప్రభుత్వం రైతులకు పీఎం కిసాన్ కింద ఏడాదికి మూడు విడతల్లో రూ.6 వేలు అందిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు కింద ఏటా రూ.10 వేలు జమ చేసేంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను రూ.15 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పెట్టుబడి సాయంగా రూ.12 వేలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసా నిధులను రెండు విడతలుగా జమ చేయనుంది. మొదటి విడతను 2025 జనవరి 26న గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అంటే తొలి విడతలో ఎకరానికి రూ.6,000 చొప్పున జమచేస్తారు. నిధులు విడుదలైన నాటి నుంచి పదిరోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే అవకాశం ఉంది."రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. కేసీఆర్ 200 ఎకరాలు సాగు చేస్తే 200 ఎకరాలకు పెట్టుబడి సాయం అందిస్తాం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యల నేపథ్యంలో రైతు భరోసా ఇన్ని ఎకరాలకు పరిమితి లేదని స్పష్టం అవుతుంది. రైతు భరోసా పథకం అమలు కోసం ప్రభుత్వం రూ.7,800 కోట్ల దాకా కేటాయించాల్సి ఉంటుంది. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు అందించనున్నారు. ఈ పథకానికి రూ.12,000 కోట్లు అవసరం అవుతాయని అంచనా. ఈ రెండు పథకాలకు దాదాపు రూ.20 వేల కోట్లు జనవరి 25 లోపు ప్రభుత్వం సమకూర్చుకోవాల్సి ఉంటుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 1.53 కోటి ఎకరాలకు రైతు బంధు కింద నగదు జమ చేసేది. రైతు బంధు స్కీమ్ లో 69 లక్షల మంది సాయం పొందారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయం చేయాలని అంచనా వేయగా...దాదాపు 1 కోటి 30 లక్షల ఎకరాలకు లెక్కతేలిందని అంచనా. దీంతో మొత్తం 62 లక్షల మంది రైతులకు జనవరి 26 నుంచి ఖాతాల్లో నగదు జమ కానుంది.

# మారుతోన్న డెస్టినేషన్

హైదరాబాద్: హైదరాబాద్ లో నిర్మించిన అత్యాధునిక చర్లపల్లి రైల్వే టెర్మినల్ అందుబాటులోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఈ టెర్మనల్ ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ మీద ఉన్న ప్రయాణీకుల ఒత్తిడి తగ్గనుంది. పెరుగుతున్న ట్రాఫిక్ ను తగ్గించడంతో పాటు ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి అనుగుణంగా నగర శివార్లలో చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. రూ. 428 కోట్ల వ్యయంతో విమానాశ్రయాన్ని తలపించేలా ఈ రైల్వే టెర్మినల్ ను తీర్చిదిద్దారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైన నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మీద సుమారు 50 వేల మంది ప్రయాణీకు భారం తగ్గనుంది. వారి ప్రయాణ ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం చర్లపల్లి నుంచి 12 జతల రైళ్లు నడుస్తున్నాయి. కొత్త టెర్మినల్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మరో 13జతల రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 50 రైళ్లు ఇక్కడి నుంచి రాకపోకలు కొనసాగించనున్నాయి. ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, వైజాగ్ కు వెళ్లే రైళ్లు ఇప్పుడు చర్లపల్లి నుంచి నపడనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్ లో గణనీయంగా రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం చర్లపల్లి నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. ఆ రైళ్లలో గోరఖ్ పూర్–సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్– హైదరాబాద్ ఎక్స్ ప్రెస్, షాలిమార్ హైదరాబాద్ ఈస్ట్ కోస్టు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నాయి. ఇప్పటి వరకు ఈ రైళ్లు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాకపో కలను కొనసాగించగా, ఇకపై చర్లపల్లి నుంచి ప్రయాణాలను కొనసాగిం చనున్నాయి. త్వరలోనే మరిన్ని రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ లో మూడు రైళ్లకు హాల్టింగ్ అవకాశాన్ని కల్పించారు. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయల్దేరే మూడు రైళ్లు చర్లపల్లిలో కాసేపు ఆగనున్నాయి. జనవరి 7 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ ఉదయం 8.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి 8.32కి చర్లపల్లికి చేరుకుని ఒక నిమిషం ఆగుతుంది. తిరుగు ప్రయాణంలో సిర్పూర్ కాగజ్ నగర్–సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ చర్లపల్లికి రాత్రి 7.02 గంటలకు చేరుకుంటుంది. ఇక గుంటూరు–సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ చర్లపల్లిలో మధ్యాహ్నం 12.41కి, సికింద్రాబాద్–గుంటూరు ఎక్స్ ప్రెస్ మధ్యాహ్నం 12.50కి చర్లపల్లిలో ఆగుతాయి. అటు సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ సాయంత్రం 3.47కి, సిర్పూర్ కాగజ్ నగర్–సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ ఉదయం 9.20కి చర్లపల్లిలో ఆగనున్నాయి. ఇక, సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 52 అదనపు రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వీటిలో



కొన్ని రైళ్లకు చర్లపల్లి స్టేషన్ లోనూ స్టాపింగ్ కల్పించారు. ఆయా ప్రాంతాలకు 18వ తేదీ వరకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.

# ప్రభుత్వ ప్రాధాన్యతలు గుర్తించాలి

- రైతుల విజ్ఞప్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలి
- యాంత్రీకరణ, సూక్ష్మ సేద్యానికి ప్రోత్సాహం
- మూడు ఆధునిక మార్కెట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు
- జిల్లాకో భూసార పరీక్షా కేంద్రం : సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల



హైదరాబాద్: ప్రభుత్వ ప్రాధాన్యతను ఎరిగి పని చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను కోరారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ సంఘాల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వాటికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు, పథకాల పురోగతిపై చర్చించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు, ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి వచ్చే విజ్ఞప్తులపై సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేయొద్దని సూచించారు. అధిక మొత్తంలో సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం అందేలా వ్యవసాయ యాంత్రికరణను, సూక్ష్మసేద్య పరికరాలను మరింతగా ప్రోత్సహించాలని కోరారు. ట్రేడర్లు రైతుల వద్దకు వెళ్ళి కొనేలా రాష్ట్రంలో మూడు ఆధునిక మార్కెట్లను అధునాతన హంగులతో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సూచించారు. సంచార భూసార పరీక్షా కేంద్రాలను ఉమ్మడి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీల్లో ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాల వృద్ధికి, కొత్త భవనాల నిర్మాణాలకు బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు. రైతు వేదికల నిర్వహణ ఖర్చుల నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకో 1000 రైతువేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పిస్తామ న్నారు. సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా అధికారు లను కోరారు. వచ్చే బడ్జెట్‌లో ప్రభుత్వ ప్రాధాన్యతలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే విజ్ఞప్తులను పెండింగ్‌లో పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెటింగ్ లో మార్కెట్ కమిటీల పునర్విభజనకు వస్తున్న ప్రతిపాదనలు దీర్ఘకాలం పెండింగ్‌లో పెట్టడంపై మార్కెటింగ్ కార్యాలయ ఉన్నతోద్యోగిపై అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వచ్చే కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిగా వినియోగించి, అదనంగా అవసరమయ్యే నిధుల కోసం కేంద్రానికి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు అవసరమయ్యే రాష్ట్ర వాటా నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో పప్పుదినుసులు, నూనె గింజలు, కూరగాయలు సాగు చేసే రైతులను ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లు ఏర్పాటు చేసి మార్కెటింగ్‌లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానశాఖ డైరెక్టర్ , మార్కెటింగ్, కోఆపరేటివ్ డైరెక్టర్ ఉదరు కుమార్ ఆయా శాఖల పురోగతిపై ఈ సందర్భంగా వివరించారు.

# సాగర్ స్పిల్ వేపై గుంతల పూడ్చివేత

- ఐఐటీ రూర్కీతో అధ్యయనం
- అనుమల చెక్‌డ్యామ్‌కు అనుమతి
- వచ్చే ఖరీఫ్‌కు నీళ్లందించాలి : సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్: నాగార్జునసాగర్ స్పిల్‌వేపై పడిన గుంతల పూడ్చివేతకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. ఐఐటీ రూర్కీ ఆధ్వర్యంలో అధ్యయనం జరపాలని నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. నెల్లికల్లు ఎత్తిపోతల పథకం ఫేజ్–1 పనులను వేగంగా పూర్తి చేసేందుకు పనులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ నాటికీ నీళ్లు అందించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నెల్లికల్లు ఎత్తిపోతల పథకంతో సహా హైలెవల్, లోలెవల్, లింక్ కెనాల్‌తోపాటు సాగర్ స్పిల్‌వేపై పడ్డ గుంతల పూడ్చివేతపై మంత్రి అధ్యక్షతన జలసౌధలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో నల్లగొండ లోక్‌సభ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినరుకష్ణారెడ్డి, ఈఎన్సీలు అనిల్‌కుమార్, యం విజయభాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఈఎన్సీ కె శ్రీనివాస్, నల్లగొండ ఎస్ఈ అజరుకుమార్, సీఈ కే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీటిని అందించే నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రూ. 664.80 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం పూర్తయితే 24,624 ఎకరాల ఆయకట్టు సేద్యంలోకి వస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ నాటికి మొదటి దశ పూర్తి అయితే 7,600 ఎకరాలకు నీరందించవచ్చన్నారు. అంతేగాక హైలెవల్, లోలెవల్ కెనాళ్ల మధ్యలో చేపట్టిన లింక్ కెనాల్ పనులను సైతం వేగవంతం చేయాలని సూచించారు. 15 కిలోమీటర్ల పరిధిలో రూ. 62.26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ కాలువ నిర్మాణం కోసం కావలసిన 65.02 ఎకరాలకు గాను ఇప్పటికే 43.31 ఎకరాల భూమిని సేకరించినట్టు తెలిపారు. త్వరితగతిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. చివరి భూములకూ నీరందేలా ఏఎంఆర్, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల పరిధిలోని 90.43 కిలోమీటర్ల మేర కాలువలను రూ. 42.26 కోట్ల వ్యయంతో 60 మిల్లీమీటర్ల మేర కాంక్రీట్ లైనింగ్‌తో మరమ్మతులు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని 39 ఐడీసీ ఎత్తిపోతల పథకాలలో ఎక్కువ భాగం పనిచేయడం లేదనీ, పనిచేయని వాటిని గుర్తించి మరమ్మతులకు అయ్యే ఖర్చు తాలూకు అంచనాలు రూపొందించి సత్వరమే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అనుమల చెక్ డ్యామ్ నిర్మాణానికి పాలనా పరమైన అనుమతులు మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు.

# ఓ వైపు చలి... మరో వైపు వైరస్

హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల్లో చలిగాలుల తీవ్రత తగ్గలేదు. రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది. చలికాలంలో వైరస్ వ్యాప్తి చెందుతుందన్న భయంతో ఈ చలి ఎప్పుడు తగ్గుతుందా? అని అందరూ వెయిట్ చేస్తుంటారు. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం పది గంటల వరకూ చలి తీవ్రత అస్సలు తగ్గడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం విధులకు వెళ్లాల్సిన వారు సయితం చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. గీజర్ల వాడకం పెరిగిపోయింది. కరెంట్ బిల్లు కూడా తడిసి మోపెడవుతుంది. తెలంగాణలో చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మెదక్ లో అత్యల్పం గా 9.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారుల తెలిపారు. పటాన్‌చెరులో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల్లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. చలి మంటలతో చలి నుంచి అనేక మంది కాపాడుకుంటున్నారు. అయితే చలి తీవ్రత కారణంగా అనేక మంది వ్యాధుల బారిన పడుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి రోగాలతో ఆసుపత్రులకు వస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ ఇటువంటి రోగాలతో వస్తున్న వారితో కిటకిట లాడుతున్నాయని వైద్యనిపుణుల చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ఏరియాలోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి చంపేస్తుంది. ఏపీలోని ఏజెన్సీల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో పాటు హెచ్ఎంపీవీ వైరస్ ఈ కాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని భావించి ప్రజలు భయాం దోళనలకు గురి అవుతున్నారు. హైదరాబాద్ వంటి నగరంలో ఉదయం పది గంటల వరకూ వీధులన్నీ నిర్మానుష్యంగాకే కనిపిస్తున్నాయి. చలి దెబ్బకు వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయని చిరు వ్యాపారులు చెబుతున్నారు. చలికి పండ్ల విక్రయాలు కూడా తగ్గాయంటున్నారు. మరో నాలుగు రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నా, శివరాత్రి వరకూ చలి ఇలాగే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

# బీజేపీకి మహిళలంటే కనీస గౌరవం లేదు

-రమేశ్ బిధూరి వ్యాఖ్యలు సంస్కరహీనం
-ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
-ప్రియాంక గాంధీ పై వ్యాఖ్యలను ఖండించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




మంథని: బీజేపీకి మహిళలంటే కనీస గౌరవం లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో విమర్శించారు. ఢిల్లీలోని కల్కాజీలో రోడ్ల గురించి చెబ్తూ ప్రియాంకా గాంధీని అవమానించేలా మాట్లాడిన బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరి చేసిన అంసదర్భ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసింది. ఒక్కసారి చరిత్రలోకి వెళ్లి చూడండి. వారి గొప్పతనం ఏంటో మీకు తెలుస్తుంది. అలాంటి కుటుంబానికి చెందిన వ్యక్తుల గురించి సంస్కరహీనంగా మాట్లాడం ఎంత వరకు సమంజసమో బీజేపీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. రికార్డు మెజారిటీతో ప్రజలు ఎన్నుకున్న ఓ మహిళా ఎంపీపై అభ్యంతకర వ్యాఖ్యలు చేయడమంటే.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. భారతీయ సమాజంలో మహిళలకు గొప్ప స్థానముంది. భారతీయ సంస్కృతిని పరిరక్షించేది తామే అంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ నాయకులు బిధూరి చేసిన వ్యాఖ్యలకు ఏం సమాధానం చెబుతారు అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు తీరు మార్చుకోవాలని... మీడియాలో ప్రచారం, సంచలనాల కోసం గాంధీ కుటుంబంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దంటూ హితవు పలికారు. ఒక మహిళను గౌరవించలేని బిధూరికి టిక్కెట్ ఎందుకిచ్చారో బీజేపీ అగ్రనేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ధోనీ శిష్యుడి ధనాధన్ ఇన్నింగ్స్ - ఒకే ఓవర్ లో 7 ఫోర్లు

తమిళనాడు ఓపెనర్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ బ్యాటర్ నారాయణ్ జగదీశన్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ప్రస్తుతం జరుగుతోన్న విజయ్ హజారే ట్రోఫీలో తన అద్భుతమైన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు.

రాజస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో జగదీశన్ ఒకే ఓవర్ లో వరుసగా 6 ఫోర్లు బాది అందర్నీ ఆశ్చర్యపరిశాడు.

బరోడా వేదికగా ఈ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలి ఇన్నింగ్స్ లో రాజస్థాన్ 267 పరుగులు చేసింది. అనంతరం 268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన తమిళనాడు జట్టులో జగదీశన్ స్టన్నింగ్ పెర్ ఫార్మెన్స్ చేశాడు. రాజస్థాన్ పేసర్ అమన్ సింగ్ షెకావత్ వేసిన రెండో ఓవర్ లో 29 పరుగులు చేశాడు. ఈ ఓవర్ లో తొలి బంతి వైడ్ వేయగా అది బౌండరీ వెళ్లింది. అలా వైడ్ డెలివరీ బౌండరీతో మొదలైన ఈ ఓవర్ లో జగదీశన్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ వరుసగా ఆరు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలోనే కేవలం 33 బంతుల్లో 9 ఫోర్ల సాయంతో హాఫ్ సెంచరీ మార్క్ ను కూడా టచ్ చేశాడు. మొత్తంగా 52 బంతుల్లో 10 బౌండరీల సాయంతో 65 పరుగులు చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

కాగా, తమిళనాడు వికెట్‌కీపర్, ఓపెనర్ అయిన జగదీశన్ 2018 నుంచి 2022 వరకు ధోనీ గైడెన్స్ లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ (277) చేసిన రికార్డు ను తన పేరిట రాసుకున్నాడు జగదీశన్. ఇతడిని 2023




ఐపీఎల్ ఆక్షన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు రూ. 90 లక్షలకు దక్కించుకుంది. ఇక 2024, 2025 సీజన్ లో జగదీశన్‌ను కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ కూడా ఆసక్తి చూపలేదు. మొత్తంగా ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌లు ఆడిన జగదీశన్ 110.20 స్ట్రైక్ రేట్ తో 162 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

ఇక తాజాగా జరిగిన మ్యాచ్ విషయానికొస్తే, మొదట బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ 47.3 ఓవర్లలో 267 పరుగులకు ఆలౌట్ అయింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు పడగొట్టి రాజస్థాన్‌ను గట్టిగా అడ్డుకున్నాడు. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ అభిజీత్ తోమర్ (125 బంతుల్లో 111 బీ 12 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకంతో, సారథి మహిపాల్ లోమ్రార్ (49 బంతుల్లో 60బీ 3 ఫోర్లు, 4 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో మెరిశారు.

# ప్రతిష్టాత్మక ట్రోఫీలో అద్భుత విజయం - 22 మంది ప్లేయర్స్ పోలీస్ ఉద్యోగాలు

రీసెంట్ గా జరిగిన ఓ ప్రతిష్టాత్మక ట్రోఫీలో ఆ జట్టు రికార్డ్ స్థాయిలో 33వ సారి విజయాన్ని అందుకుంది. దీంతో ప్రభుత్వం ఆ జట్టులోని 22 మంది ఆటగాళ్లకు భారీ నజరానాతో పాటు పోలీస్ ఉద్యోగాలను ప్రకటించింది.

పూర్తి వివరాలు కథనంలోకి వెళ్లి తెలుసుకుందాం.

సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ను ముద్దాడిన బెంగాల్ జట్టు ఆటగాళ్లకు ఆ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారికి భారీ నజరాను ప్రకటించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలను అందించనున్నట్లు తెలిపింది. ఈ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ టోర్నీలో బెంగాల్ జట్టు రికార్డు స్థాయిలో 33వసారి ట్రోఫీని గెలుచుకుంది. ఈ సందర్భంగా గెలిచిన జట్టులోని ఆటగాళ్లకు పోలీస్ విభాగంలో ఉద్యోగాలను ఇస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ప్లేయర్స్ ను అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)లుగా నియమించనున్నట్లు తెలిపింది.

సంతోష్ ట్రోఫీ విజేతలకు తాజా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ ఈ విషయాన్ని అధికారికంగా తెలిపారు. జట్టులోని మొత్తం 22 మంది ఆటగాళ్లకు ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తైందని చెప్పుకొచ్చారు. ఇంకా జట్టులోని సభ్యులందరికీ రూ.50 లక్షల



నజరానా కూడా ప్రకటించారు.

కాగా, ఇటీవలే హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా సంతోష్ ట్రోఫీ ఫైనల్ జరిగింది. ఈ తుది పోరులో 1-0 తేడాతో కేరళను ఓడించి బెంగాల్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ రికార్డు స్థాయిలో 33వ సారి ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీలో విజేతగా నిలిచింది. వాస్తవానికి ఈ తుదిపోరులో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్తుందేమో అని అంతా అనుకున్నారు. కానీ ఇంజూరీ సమయంలో రాబి (94వ) బంతిని నెట్‌లోకి కొట్టి బెంగాల్ కు విజయాన్ని ఖాయం చేశాడు. ఆదిత్య హెడర్‌తో బంతిని రాబి సమీపానికి పంపాడు. దీంతో అతడు వెంటనే గోల్ చేసేశాడు.

# రెచ్చిపోయిన షమీ - బీసీసీఐకి స్ట్రాంగ్ మెసేజ్!!

సీనియర్ పేసర్ మహ్మద్ షమీ టీమిండియాలో పునరాగమనానికి సై అంటున్నాడు. తాజాగా తన ప్రదర్శనతో మరోసారి బీసీసీఐ సెలక్టరకు గట్టి సవాల్ విసిరాడు.

దాదాపు 14 నెలల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ రోజురోజుకూ మరింత ప్రమాదకరమైన బౌలర్‌గా మారిపోతున్నాడు.

ఫిట్‌నెస్‌ను సాధించి ఛాంపియన్స్ ట్రోఫీకి నేను రెడీ అంటూ తన ప్రదర్శనతోనే బీసీసీఐ సెలక్టర్లకు గట్టి సవాల్ విసురుతున్నాడు. తనను కచ్చితంగా ఎంచుకుని తీరాల్సిందే అంటూ.. తన ఆటతీరుతో సెలక్టర్లకు గట్టి సందేశాన్ని పంపుతున్నాడు. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి తన అద్భుత ప్రదర్శనతో చెలరేగి ఆడాడు.

10 ఓవర్ల స్పెల్, 3 వికెట్లు, 61 పరుగులు –

నిన్నటి వరకు షమీ ఫిట్‌నెస్ పై ఎంతో కొంత ఆందోళన నెలకొనే ఉంది. కానీ ఇప్పుడు అది అమానుల్లో పూర్తిగా తొలిగిపోయే దిశగా వచ్చేసింది. ఎందుకంటే విజయ్ హజారే ట్రోఫీలో మళ్లీ అద్భుత ప్రదర్శనతో షమీ రెచ్చిపోయాడు. బెంగాల్ జట్టు తరపున బరిలోకి దిగిన షమీ, హరియాణాతో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. పది ఓవర్ల స్పెల్ వేసిన అతడు 61 పరుగులు ఇచ్చాడు. అంతకుముందు రౌండ్ 7 మ్యాచ్‌లో కూడా మధ్యప్రదేశ్‌పై 42 పరుగులు చేసిన అతడు, ఎనిమిది ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ తీశాడు.

మరి తీసుకుంటారా?

టీమిండియా నెక్ట్స్ సొంతగడ్డపై ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది. జనవరి 22 నుంచి ఐదు టీ20, మూడు వన్డేలు ఆడనుంది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనుంది. ఈ నేపథ్యంలోనే



షమీ పది ఓవర్ల కోటాను ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేసి, తానూ రేసులో ఉన్నానని సెలక్టర్లకు గట్టి సందేశం పంపించాడు. ఒకవేళ అతడిని ముందుగా ఇంగ్లాండ్ తో జరగబోయే వన్డే సిరీస్ జట్టులోకి తీసుకుంటే, అక్కడ తానేంటో మరోసారి నిరూపించుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఐసీసీ టోర్నీలంటేనే షమీ రెచ్చి పోయి ఆడుతాడన్న సంగతి తెలిసిందే. గత వన్డే వరల్డ్ కప్‌లోనూ అతడు తక్కువమ్యాచ్‌లే ఆడినప్పటికీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. చూడాలి మరి ఫిట్‌నెస్ విషయంలో మెరుగ్గా కనిపిస్తోన్న షమీని ఈ సారి ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తీసుకుంటారా? లేదా ? అనేది.

బుమ్రా విషయంలో సందిగ్ధం

మరోవైపు బుమ్రా కూడా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడటంపై సందిగ్ధం నెలకొంది. అతడికి మొదటగా 15 మందితో ప్రకటించే స్క్వాడ్‌లో ఛాన్స్ దక్కినా, ఫిట్‌నెస్ ఉంటేనే తుది జట్టులో ఆడిస్తామనే బీసీసీఐ షరతు విధించినట్లు ప్రచారం సాగుతోంది.

# 417 రోజులుగా స్టార్ ప్లేయర్ దూరం - ఇప్పుడు అతడిపైనే భారత సెలక్టర్ల ఫోకస్!

మరో రెండు మూడు రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ, ఇంగ్లాండ్ తో సిరీస్ కోసం జట్లను ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో 417 రోజులుగా జట్టుకు దూరంగా ఓ స్టార్ ప్లేయర్ పై బీసీసీఐ సెలక్టర్లు కన్నేశారని తెలిసిందే.

అతడిని ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లాండ్ సిరీస్ కోసం ఎంపిక చేస్తారని సమాచారం అందింది. పూర్తి వివరాలు కథనంలోకి వెళ్లి తెలుసుకుందాం.

గాయం నుంచి కోలుకున్న టీమిండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న సంగతి తెలిసిందే. జాతీయ జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నాడు. చివరిగా వన్డే వరల్డ్ కప్ 2023లో ఆడాడు. కానీ ఈ మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ కు వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకున్న అతడు జాతీయ జట్టులోకి వచ్చేందుకు ప్రయత్నించాడు. దీని కోసం ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడడం ప్రారంభించాడు.

ఈ నేపథ్యంలోనే రీసెంట్ గా ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. ఆసీస్‌తో చివరి రెండు టెస్టులకు అతడిని తీసుకుంటారనే ప్రచారం సాగింది. కానీ, షమీకి మోకాలిలో వాపు రావడంతో పక్కన పెట్టారు. షమి పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తో లేడని బీసీసీఐ మెడికల్ టీమ్ తేల్చడం వల్ల అతడు స్వదేశంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు మళ్లీ బీసీసీఐ సెలక్టర్లు షమీపై కన్నేశారని తెలిసిందే. త్వరలోనే జరగనున్న ఇంగ్లాండ్ సిరీస్ కు, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేస్తారని కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో




ఆడబోయే దేశాలు తమ జట్లను ప్రకటించడానికి జనవరి 12 వరకే డెడ్ లైన్ ఉంది. ఈ లోగా తమ జట్ల ఆటగాళ్ల జాబితాను ఆయా దేశాలు వెల్లడించాల్సి ఉంది. జట్టు ఎంపికకు సమయం దగ్గర పడడం వల్ల, టీమ్ ఇండియాకు ఎంపికయ్యే ఆటగాళ్లు ఎవరనే ఉత్కంఠ క్రికెట్ అభిమానుల్లో ఎక్కువైంది.

ఈ నేపథ్యంలో జట్టు ఎంపికపై గత కొన్ని రోజులుగా రకరకాల ఊహాగానాలు వినిపిస్తోంది. ఈ క్రమంలోనే టీమిండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ప్రస్తుతం బీసీసీఐ వైద్యుల బృందం అతడిని నిశితంగా పరిశీలిస్తోందని తెలిసింది. ఛాంపియన్స్ ట్రోఫీ కన్నా ముందు ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో అతడిని ఆడించాలని కూడా బీసీసీఐ భావిస్తోందట. దాదాపుగా ఈ సిరీస్ తో షమీ జాతీయ జట్టులోకి కమ్ బ్యాక్ ఇస్తాడని ఇంగ్లీష్ మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఇంగ్లాండ్ సిరీస్ లో భాగంగా తొలి వన్డే ఫిబ్రవరి 6న నాగ్ పుర్ లో జరగనుంది. ఈ మ్యాచ్ తోనే అతడు భారత జట్టుతో కలుస్తాడని సమాచారం.

# గెలుపు జోష్ లో ఉన్న ఆసీస్ కు బిగ్ షాక్!

టీమిండియాపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు బ్యాడ్ న్యూస్ అందింది. జట్టులోని కీలక ప్లేయర్.. త్వరలోనే ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్నట్లు తెలిసింది.

అతడెవరంటే?

ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించి ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది ఆస్ట్రేలియా జట్టు. అయితే ఇప్పుడా జట్టుకు ఓ షాక్ తగిలింది! ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది అనుమానంగా మారింది.

తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్.. లంకతో జరగబోయే రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఇందులో కమిన్స్ పేరు లేదు. వ్యక్తిగత కారణాలతో అతడు అందుబాటులో ఉండట్లేదని తెలిపింది. ఎందుకంటే లంకతో సిరీస్ జరిగే సమయానికి కమ్మిన్స్ భార్యకు రెండో డెలివరీ అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటే కమ్మిన్స్ కు ప్రస్తుతం చీలిమండ గాయమైంది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా చీఫ్ సెలక్టర్ జార్జ్ బెలీ చెప్పాడు. కమిన్స్ కు త్వరలోనే గాయం తీవ్రత తెలుసుకోవడానికి స్కానింగ్ చేస్తారని చెప్పుకొచ్చాడు.

దీంతో, ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ప్రస్తుతం అనుమానంగా మారింది. ఎందుకంటే గాయం తీవ్రత ఎక్కువ ఉంటే అతడు ఈ మెగా టోర్నీకి దూరమయ్యే అవకాశం




ఉందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

"కమిన్స్ కు స్వల్ప స్థాయిలో చీలమండ గాయమైంది. నాకు తెలిసి వచ్చే వారం అతడు స్కానింగ్ కు వెళ్తాడు. రిపోర్ట్ లో అతడి గాయం తీవ్రతపై ఓ స్పష్టత వస్తుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు పాల్గొంటాడా లేదా అనేది ప్రస్తుతం కచ్చితంగా చెప్పలేం. స్కానింగ్ రిపోర్ట్ వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే." అని అన్నాడు.

కాగా, ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ బీలో ఉంది. ఈ కేటగిరీలో అఫ్గానిస్థాన్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్ ను ఫిబ్రవరి 22న లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో ఇంగ్లాండ్ తో తలపడనుంది.

# ప్రిక్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడీ - ప్రణయ్ ముందంజ

మలేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నీలో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ ప్రిక్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్.ప్రణయ్ ముందంజ వేశాడు. భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి మరోసారి మంచి ప్రదర్శన చేసింది. మలేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్-1000 టోర్నీలో ప్రిక్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించింది. తాజాగా జరిగిన ఈ టోర్నీలోని పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహారాష్ట్ర ప్లేయర్ చిరాగ్ శెట్టి మూడు గేమ్‌ల పాటు పోరాడాల్సి వచ్చింది. 21-10, 16-21, 21-5 తేడాతో మింగ్ చి లు, కై వి టాంగ్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించారు.

56 నిమిషాల పాటు సాగిందీ మ్యాచ్. ముందుగా తొలి గేమ్‌ను అలవోకగానే గెలిచిన ఏడో సీడ్ సాత్విక్ జోడీ, ఆ తర్వాత రెండో గేమ్ ను అనవసర తప్పిదాలతో కోల్పోయింది. అయితే మూడో గేమ్‌లో మాత్రం పుంజుకుని ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది.

సింగిల్స్ విభాగంలో మిశ్రమ స్పందనలు

మరోవైపు సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్.ప్రణయ్ ముందంజ వేశాడు. మొదటి రౌండ్లో ప్రణయ్ 21-12, 17-21, 21-15తో




బ్రయాన్ యాంగ్ (కెనడా)పై విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించాడు. వాస్తవానికి మంగళవారమే ఈ మ్యాచ్ పూర్తి కావాల్సింది. కానీ పైకప్పు లీకేజీ కారణంగా బుధవారం జరిగింది.

ప్రియాన్షు రజావత్ 11-21, 16-21తో షై ఫెంగ్ (చైనా)పై ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బాన్సోద్ 21-15, 21-16తో జిన్ వీ (మలేసియా)పై గెలుపొంది ప్రిక్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. ఆకర్షి 14-21, 12-21తో జూలీ జేకబ్సన్ (డెన్మార్క్) చేతిలో, అనుపమ 17-21, 21-18, 8-21తో పోర్న్‌పవీ చోచువోంగ్ (థాయ్‌లాండ్) చేతిలో పరాజయం పొందారు.

# బాక్సింగ్ - ఇక నుంచి 13 కాదు 10 మాత్రమే!

ప్రపంచ బాక్సింగ్ (డబ్ల్యూబీ) మార్గ దర్శకాల మేరకు.. కొత్త వెయిట్ కేటగిరీ (బరువులు)లను భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) అమల్లోకి తీసుకొచ్చింది.

తాజాగా ప్రారంభమైన జాతీయ ఛాంపియన్ షిప్‌లో ఈ కొత్త కేటగిరీలతోనే పోటీలను నిర్వహిస్తోంది.

గతంలో ఉన్న 13 వెయిట్ కేటగిరీలను పదింటికి కుదిస్తూ ప్రపంచ బాక్సింగ్ ఇటీవల నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం ప్రారంభమైన జాతీయ పురుషుల టోర్నీలో 10 బరువు విభాగాలతో పోటీలను నిర్వహిస్తున్నారు.

పురుషుల విభాగంలో 50 కేజీలు (ఫ్లై వెయిట్), 55 కేజీలు (బాంటమ్ వెయిట్), 60 కేజీలు (లైట్ వెయిట్), 65 కేజీలు (వెల్టర్ వెయిట్), 70 కేజీలు (లైట్ మిడిల్ వెయిట్), 75 కేజీలు (మిడిల్ వెయిట్), 80 కేజీలు (లైట్ హెవీ వెయిట్), 85 కేజీలు (క్రూజర్ వెయిట్), 90 కేజీలు (హెవీ వెయిట్), ప్లస్ 90 కేజీలు (సూపర్ హెవీ వెయిట్) ఈ కొత్త బరువు విభాగాల్ని నిర్ణయించారు.




మహిళల విభాగంలో 48 కేజీలు, 51 కేజీలు, 54 కేజీలు, 57 కేజీలు, 60 కేజీలు, 65 కేజీలు, 70 కేజీలు, 75 కేజీలు, 80 కేజీలు, ప్లస్ 81 కేజీల విభాగాల్లో పోటీలు ఉంటాయి. కాగా, వీటిలో ఆరు... 55, 60, 65, 70, 80, 90 కేజీల విభాగాలను ఒలింపిక్ కేటగిరీలుగా పేర్కొన్నారు.

# డబుల్ సెంచరీ హీరో షాకింగ్ డెసిషన్

న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ మార్టిన్ గప్టిల్ షాకింగ్ డెసిషన్ తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని బుధవారం అధికారికంగా ప్రకటించాడు.

న్యూజిలాండ్ తరఫున వన్డేల్లో అత్యధిక స్కోర్ చేసిన రికార్డ్ గప్టిల్ పేరిటే ఉండటం విశేషం. న్యూజిలాండ్ దిగ్గజ ప్లేయర్ మార్టిన్ గప్టిల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. తన కెరీర్?లో మద్దతుగా నిలిచిన కివీస్ క్రికెట్ బోర్డు, కోచ్?లు, సహచర ఆటగాళ్లు, కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు. 2009లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు గప్టిల్. దాదాపు 14 సంవత్సరాల పాటు జట్టుకు ప్రాతినిథ్యం వహించి కెరీర్ కు ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటించాడు. గప్టిల్ చివరి




సారిగా 2022 అక్టోబర్‌లో న్యూజిలాండ్ తరఫున బరిలోకి దిగాడు. మొత్తంగా కెరీర్ లో 367 మ్యాచ్?ల్లో 13,463 పరుగులు చేశాడు. 23 సెంచరీలు బాదాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**